

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే సాక్షి

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 276 సోమవారం 05 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



ఏపీ ప్రజల అన్ని ఆశలు నెరవేర్చడం చంద్రబాబు
ద్వారానే సాధ్యం

- బుర్రిపాలెంలో శివరాజ్ సింగ్ చౌహాన్
- తెనాలి నియోజకవర్గం బుర్రిపాలెంలో కార్యక్రమం
- 3 లక్షల ఇళ్లకు శంకుస్థాపన
- హాజరైన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్, సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు కోరిక మేరకు మరిన్ని ఇళ్లు ఇస్తామని శివరాజ్ సింగ్ హామీ
- జగన్ పాలనలో ఏపీ నాశనమైందని, పేదల ఇళ్లను అడ్డుకున్నారని విమర్శ
- చంద్రబాబు విజన్‌తో ఏపీ దేశంలోనే నంబర్ వన్ అవుతుందని ఉద్ఘాటన

3డీ ప్రింటింగ్‌తో పేదల ఇళ్లు



- చంద్రబాబు సర్కారు వినూత్న ముందడుగు
- రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం
- మరో 6 లక్షల ఇళ్ల మంజూరుకు కేంద్రమంత్రి హామీ
- బుర్రిపాలెంలో 3డీ ప్రింటింగ్ టెక్నాలజీతో పైలట్ ప్రాజెక్టు
- 2029 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏపీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్ అన్న శివరాజ్‌సింగ్ చౌహాన్

అమరావతి

ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. అత్యాధునిక 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో వేగంగా, పటిష్టంగా, తక్కువ ఖర్చుతో ఇళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2029 నాటికి రాష్ట్రంలో ఇల్లు లేని పేదలు ఉండకూడదనే లక్ష్యంతో, ఏకంగా 9 లక్షల ఇళ్లను నిర్మించి పేదలకు పట్టాభిషేకం చేయాలని సంకల్పించింది. ఈ మహాయజ్ఞంలో భాగంగా గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ గృహ నిర్మాణ యజ్ఞంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ. దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీబీఆర్ఐ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం బుర్రిపాలెంలో రూ.14 కోట్ల వ్యయంతో 177 ఇళ్లను పైలట్ ప్రాజెక్టుగా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్‌లకు అధికారులు - మిగతా3లో



రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి
చంద్రబాబుకు పంపిస్తున్నాడు

- కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు



శ్రీవారి దర్శనానికి
పోటెత్తిన భక్తులు..

- శిలాతోరణం వరకు బారులు తీరిన క్యూలైన్లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల అధిక రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు
- సర్వదర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని అంచనా
- శనివారం శ్రీవారిని 91,296 మంది దర్శించుకోగా, హుండీ ద్వారా రూ.5.06 కోట్ల ఆదాయం

ఏపీలో 'తల్లికి వందనం'..
రెండో విడతకు రంగం సిద్ధం

- సుమారు 3.29 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.13,000 జమ
- ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం.. సీఎంవో అనుమతి కోసం నిరీక్షణ
- వచ్చే వారం లేదా రెండు వారాల్లో నిధులు విడుదలయ్యే అవకాశం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో 'తల్లికి వందనం' పథకం రెండో విడత నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఆర్థిక శాఖ ఆమోదం తెలపగా, ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి తుది అనుమతి రావడమే మిగిలి ఉంది. సీఎంవో నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే నిధులను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ విడతలో భాగంగా అర్హులైన సుమారు 3.29 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ. 13,000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులు, ఇంటర్మీడియట్ మొదటి - మిగతా3లో



'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి శ్రీకారం

- కడప జిల్లాలో చంద్రబాబు, పవన్ పర్యటన
- రూ.30,156 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా
- రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యం
- ప్రొద్దుటూరులో పథకం ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగించనున్న నేతలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న 'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రేపు (అక్టోబరు 5) కడప జిల్లాలోని ప్రొద్దుటూరులో పర్యటించనున్నారు. వీరిద్దరూ కలిసి ఈ భారీ తాగునీటి పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి, - మిగతా3లో



ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా దాడి.. ఒకరి మృతి

- ఉక్రెయిన్‌లో భారతీయ ఫార్మా కంపెనీపై రష్యా డ్రోన్ల దాడి
- సుమీ నగరంలోని కుసుమ్ గ్రూప్ ప్లాంట్ దాడాపు ధ్వంసం
- దాడిలో ఒకరు మృతి, పలువురికి తీవ్ర గాయాలు
- దాడాపు రూ.400 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

ఏపీ ప్రజల అన్ని ఆశలు నెరవేర్చడం

చంద్రబాబు ద్వారానే సాధ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్త ఆకాంక్షలు నెరవేర్చగల సత్తా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే ఉందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. చంద్రబాబు ఒక డైనమిక్, డెడికేటెడ్, డెసిసివ్ నాయకుడని, ఆయన విజన్‌కు తాను సెల్యూట్ చేస్తున్నానని కొనియాడారు. తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెంలో జరిగిన 3 లక్షల ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అవతరించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి, ప్రజల కలలను సాకారం చేయడానికి చంద్రబాబు నాయకత్వం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.

టెక్నాలజీతో రాష్ట్రాభివృద్ధికి బాటలు

భవిష్యత్తులో దేశానికి అతిపెద్ద శక్తి టెక్నాలజీయేనని చంద్రబాబు ఎప్పుడో గుర్తించారని శివరాజ్ సింగ్ గుర్తుచేశారు. "ఆయన దూరదృష్టితోనే ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రాన్ని గ్లోబల్ ఐటీ హబ్‌గా ప్రపంచానికి పరిచయం చేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఏఐ, డేటా సెంటర్లు, క్వాంటం టెక్నాలజీ, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఏపీలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతున్నారు. అమరావతి అభివృద్ధిపై ఆయన విజన్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆయన నిబద్ధత, కఠోర శ్రమతో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఐకాన్‌గా నిలుస్తుంది" అని చౌహాన్ పేర్కొన్నారు.

జగన్ పాలనలో సర్వనాశనం

గత ఐదేళ్లలో జగన్ తన విధ్వంసకర వైఖరితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని చౌహాన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రధాని నరేంద్ర మోదీ పేదల ఇళ్ల కోసం నిధులు పంపితే, జగన్ ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా ఆ పథకాన్ని నీరుగార్చింది. పేదల సొంతింటి కలను చిదిమేసింది. కేంద్రం పంపిన నిధులను దారి మళ్లించి పాపం చేసింది. జగన్‌ను ఏపీ ప్రజలు ఎప్పటికీ క్షమించరు" అని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వం సరిగ్గా పనిచేసి ఉంటే, ఈపాటికే పేదలందరికీ ఇళ్లు ఉండేవని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని రాజధాని లేకుండా వదిలేస్తే, జగన్ మూడు రాజధానుల ఆటతో గందరగోళం సృష్టించారని దుయ్యబట్టారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు.. కేంద్రం భరోసా

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పేదలందరికీ ఇళ్లు కట్టించాలని సంకల్పించారని శివరాజ్ సింగ్ తెలిపారు. "కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాష్ట్రానికి 76,000 ఇళ్లు మాత్రమే వస్తాయని అధికారులు చెప్పారు. కానీ చంద్రబాబు గారు అందరికీ ఇళ్లు కావాలని, ఇంకా ఎక్కువ కేటాయించాలని ప్రధాని మోదీని కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు తొలి విడతగా 3 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. ఇవాళ బాబు గారు ఇవి కూడా చాలవు, మరో 6 లక్షల ఇళ్లు కావాలని అడిగారు. తప్పకుండా ఇస్తాం. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక, మళ్లీ 3 లక్షలు, ఆ తర్వాత మరో 3 లక్షలు ఇచ్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను ప్రధాని మోదీ ఆశీస్సులతో, చంద్రబాబు నాయకత్వంలో నెరవేరుస్తాం" అని హామీ ఇచ్చారు. బుర్రిపాలెంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మించడం దేశానికే అరుదనుని, ఇది సమయాన్ని, ఖర్చును తగ్గిస్తుందని ప్రశంసించారు.

మోదీ-బాబు నాయకత్వంలో 360 డిగ్రీల అభివృద్ధి

ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చేస్తున్నారని చౌహాన్ అన్నారు. "మోదీ, బాబు అంటే ఒకటి ం ఒకటి = రెండు కాదు.. ఒకటి ం ఒకటి = పదకొండు, వారితో పవన్ కల్యాణ్ కూడా తోడయ్యారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తారు. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేశాం. రాష్ట్రానికి రూ. 15,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. జగన్ సర్కారు పక్కన పెట్టిన పోలవరం ప్రాజెక్టును 100 శాతం కేంద్ర నిధులతో పూర్తి చేస్తాం" అని స్పష్టం చేశారు.

మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్రంలోని ఏ సోదరి పేదరికంలో ఉండకూడదనే లక్ష్యంతో 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం 23 లక్షలుగా ఉన్న లఖ్‌పతి దీదీల సంఖ్యను 60 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే సరస్ మేళాను తొలిసారిగా ఢిల్లీ నుంచి బయటకు తీసుకొచ్చి, అక్టోబర్ 15న విజయవాడలో నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఇది మహిళల పాలిట కుంభమేళా అవుతుందన్నారు. రైతుల కోసం కేంద్రం ఇస్తున్న రూ. 6,000కు అదనంగా, చంద్రబాబు 'అన్నదాత సుఖీభవ' కింద మరో రూ. 14,000 కలిపి మొత్తం రూ. 20,000 అందించి రైతులకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రాన్ని హార్టికల్చర్ హబ్‌గా మార్చి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని భరోసా ఇచ్చారు. "చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇక సర్టిఫైడ్ స్టేట్ కాదు, ప్లెయిన్ స్టేట్‌గా మారింది. ఆస్పిరేషనల్ ఆంధ్ర, యాంబిషియస్ ఆంధ్ర, అసమ్ ఆంధ్రగా రూపుదిద్దుకుంటోంది. ప్రతి ఒక్కరి కలలను నెరవేర్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది" అని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగాన్ని ముగించారు.అదాయాన్ని రెట్టింపు చేస్తామని భరోసా ఇచ్చారు. "చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఇక సర్టిఫైడ్ స్టేట్ కాదు, ప్లెయిన్ స్టేట్‌గా మారింది. ఆస్పిరేషనల్ ఆంధ్ర, యాంబిషియస్ ఆంధ్ర, అసమ్ ఆంధ్రగా రూపుదిద్దుకుంటోంది. ప్రతి ఒక్కరి కలలను నెరవేర్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది" అని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ప్రసంగాన్ని ముగించారు.

3డీ ప్రింటింగ్‌తో పేదల ఇళ్లు..

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ గురించి వివరించారు.

ఈ విధానంలో కేవలం 10 రోజుల్లోనే ఒక ఇంటి నిర్మాణం పూర్తి చేయవచ్చని, ఇది ఎంతో పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ఈ ఇళ్లలో బయటి వాతావరణంతో పోలిస్తే ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందని, ఇది పేదలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో చేపడుతున్న ఈ 3డీ గృహ నిర్మాణం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు.

9 లక్షల ఇళ్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేదలకు సొంతిల్లు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతుందని, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి సాధారణ కోటా కింద 75 వేల ఇళ్లు మాత్రమే ఉండగా, తన విజ్ఞప్తి మేరకు కేంద్రం 3 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని చెప్పారు. ఈ 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాకే మరో 3 లక్షలు, వచ్చే ఏడాది ఇంకో 3 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని, మొత్తంగా 9 లక్షల ఇళ్లకు కేంద్రం సహకరిస్తోందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షల ఇళ్లను రద్దు చేశారని, నివాసయోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి పేదలను మోసం చేశారని విమర్శించారు.

సైనింగ్ ఆంధ్రా ఏపీ: శివరాజ్‌సింగ్ చౌహాన్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ ఇక "షైనింగ్ ఆంధ్రా, అడ్వాన్స్‌డ్ ఆంధ్రా, అచీవింగ్ ఆంధ్రా"గా మారబోతోందని కొనియాడారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న చంద్రబాబు సంకల్పం గొప్పదని ప్రశంసించారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తున్నారని, రాష్ట్రంలోని అక్కచెల్లెళ్లు, అన్నదమ్ములు సుఖంగా ఉండాలనే విధానంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి చౌహాన్.. ఒక లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి, వారికి మంజూరు పత్రాలు అందించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. వేదికపై లక్ష్మీ అనే మహిళకు ఇంటి పట్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందరం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టును ప్రత్యక్ష పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు. "నాగార్జున్ సాగర్‌పై కొంతైనా భారం తగ్గించి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కవిత వెంట నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

ఐదేళ్ల సర్వీసులో నాలుగు అవార్డులు సాధించిన ఉద్యోగి

మనం చేసే పని చిన్నదా, పెద్దదా అనేది ముఖ్యం కాదు, ఎంత నిబద్ధతతో చేస్తున్నామనేదే ముఖ్యం. అంకితభావంతో పనిచేసేవారికి వెంటనే ఫలితం కనిపించకపోయినా, దీర్ఘకాలంలో మాత్రం తప్పక గుర్తింపు లభిస్తుంది. అంతేగాక వారు సాధించే విజయాలు, గౌరవం సామాజంలో, సంస్థలో చాలా గొప్పగా ఉంటాయి. కష్టపడి పనిచేసే గుణం ఎప్పుడూ వృథా పోదు. అది మనల్ని ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుంది. అలాగే బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం ద్వారా అధికారుల్లో, సమాజంలో మంచి గౌరవం లభిస్తుంది. అందులోనూ ప్రభుత్వ విధుల్లో అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుంది. చేస్తున్నది చిన్న ఉద్యోగమైనా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే ఉన్నతస్థాయి పురస్కారాలు సైతం దక్కుతాయి. ఇందుకు పోలవరం జిల్లా వరరామచంద్రాపురం మండలంలోని వడ్రిగూడెం-1 అంగన్‌వాడీ కార్యకర్త పి.లక్ష్మీకుమారి నిదర్శనంగా నిలుస్తున్నారు. విధుల్లో చేరిన ఐదేళ్లలోనే నాలుగు అవార్డులు అందుకున్నారు. వీటిలో ఒకటి జాతీయస్థాయి పురస్కారం కావడం విశేషం.



అంకితభావంతో

వడ్రిగూడెం పంచాయతీలోని ధర్మతాళ్లగూడెం గ్రామానికి చెందిన లక్ష్మీకుమారి అదే పంచాయతీలోని వడ్రిగూడెం-1 అంగన్‌వాడీ కేంద్రంలో అయిదేళ్ల క్రితం కార్యకర్తగా విధుల్లో చేరారు. సమయపాలన, పరిశుభ్రతకు ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని శుభ్రంగా ఉంచడంతో పాటు ప్రీస్కూల్ పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా బోధన చేస్తున్నారు. లబ్ధిదారులకు పౌష్టికాహారం, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవి అందేలా చూస్తున్నారు.

కిచెన్ గార్డెన్ నిర్వహణ

కేంద్రం వద్ద ఉన్న కొద్దిపాటి స్థలంలో కిచెన్‌గార్డెన్ ఏర్పాటు చేసి అరటి తదితర పండ్ల మొక్కలు పెంచుతున్నారు. వేతికి వచ్చిన కాయలు, పండ్లను లబ్ధిదారులతో పాటు, గ్రామస్థులకు అందిస్తున్నారు.

సాధించిన అవార్డులు :

26 జనవరి 2025: చింతూరు ఐటీడీఏలో ఉత్తమసేవా పురస్కారం

26 జనవరి 2026: దిల్లీలో జాతీయస్థాయిలో ఉత్తమసేవా అవార్డు

ఈ ఏడాది మార్చి: మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మహిళా రత్న అవార్డు

గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ అంగన్‌వాడీ అవార్డు

పనిని దైవంగా భావిస్తే : ' నేను పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో మొత్తం 58 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 22 మంది ప్రీస్కూల్ పిల్లలు. బాలింతలు, గర్భిణులు 16 మంది, ఇతరులు 20 మంది ఉన్నారు. వారికి మెరుగైన సేవలు అందించడం నా బాధ్యతగా భావిస్తున్నా. పనిని దైవంగా భావించి విధులు నిర్వహిస్తున్నా. గ్రామస్థుల సహకరిస్తున్నారు. అధికారులు ప్రోత్సహిస్తున్నారు' అని అంగన్‌వాడీ కార్యకర్త పి.లక్ష్మీకుమారి తెలిపారు.

ఏపీలో 'తల్లికి వందనం'..

రెండో విడతకు రంగం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

సంవత్సరం విద్యార్థులు ఈ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు, గతంలో సాంకేతిక కారణాలు, ఇతర మార్పుల వల్ల డబ్బులు అందని వారికి కూడా ఈ విడతలో నిధులు అందించనున్నారు. అధికారులు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను సిద్ధం చేశారు. నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌కు ఆర్థిక శాఖ కూడా ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఈ ఫైల్ సీఎంవో వద్ద తుది ఆమోదం కోసం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అనుమతి లభించిన వెంటనే, ఒకటి రెండు వారాల్లో లేదా వచ్చే వారంలోనే నిధులు జమ అయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ అయ్యిందా లేదా, ఈ-కేవైసీ పూర్తయిందా అనే వివరాలను సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యార్థి, తల్లి ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ వంటివి సరిగ్గా ఉంటే నిధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో జమ అవుతాయని వారు స్పష్టం చేశారు.

'అమరజీవి జలధార' (జల్ జీవన్ మిషన్) పథకానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

జాతికి అంకితం చేస్తారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 11:20 గంటలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై వారు ప్రజలకు వివరించే అవకాశం ఉంది. నేతల పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందుకోసం సుమారు రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం కింద రాష్ట్రావ్యాప్తంగా 27.36 లక్షల కొత్త గృహ కుళాయి కనెక్షన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ముఖ్యంగా, తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచివెళ్లే గ్రామీణ మహిళల కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం స్పష్టం చేసింది. టీడీపీ-జనసేన కూటమి ప్రభుత్వంలో ఇది ఒక కీలకమైన గ్రామీణ సంక్షేమ కార్యక్రమంగా నిలవనుంది.



ఆర్టీసీలో 'కాంట్రాక్ట్' కండక్టర్లు!

ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త మార్పులు

ఏపీఎస్ఆర్టీసీలో కండక్టర్ల కొరతను అధిగమించేందుకు అధికారులు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. తొలిసారిగా ప్రైవేటు వ్యక్తులను కండక్టర్లుగా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నారు. పొరుగు సేవలు (ఔట్‌సోర్సింగ్), కాంట్రాక్ట్ లేదా ఆన్‌కాల్ విధానం ద్వారా అర్హులైన వ్యక్తులతో విధులు నిర్వర్తించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రస్తుతం ఆర్టీసీలో సుమారు 3,600 మంది డ్రైవర్లు, 2,400 మంది కండక్టర్ల కొరత ఉంది. ప్రతి నెలా వయసు పైబడిన ఉద్యోగులు లపదవీ విరమణ పొందుతున్నారు. దానికి తగ్గట్టుగా కొత్త నియామకాలు మాత్రం జరగడం లేదు. కండక్టర్ల కొరత ఉండ టంతో అనేక డిపోల్లో బస్సు సర్వీసులను అకస్మికంగా రద్దు చే యాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రెగ్యు లర్ కండక్టర్లతోనే డబుల్ డ్యూటీలు వేయించి సర్దుబాటు చేసే ప్రయత్నం చేస్తున్నా, సమస్య మాత్రం పూర్తిగా తీరడం లేదు.



డ్రైవర్లకు ఇప్పటికే ఆన్‌కాల్ విధానం

డ్రైవర్ల కొరతను తీర్చేందుకు ఆర్టీసీ అధికారులు ఇప్పటికే ఆన్‌కాల్ విధానాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రావ్యాప్తంగా వివిధ డిపోల్లో ప్రతిరోజూ దాదాపు 1,800 మంది ఆన్‌కాల్ డ్రైవర్లతో బస్సులు నడిపిస్తున్నారు. రోజువారీ అవసరాల కోసం రెగ్యులర్ డ్రైవర్లు పోను, అదనంగా అవసరమైన వారిని బయట నుంచి తీసుకుంటున్నారు. వీరికి రోజుకు రూ.1,000 చొప్పున పారితోషికం చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఇదే తరహాలో కండక్టర్లను కూడా తీసుకోవాలని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ మోడల్ పరిశీలన

కండక్టర్ల నియామకం కోసం తెలంగాణ ఆర్టీసీ అమలు చేస్తున్న విధానాన్ని ఏపీ అధికారులు లోతుగా అధ్యయనం చేస్తున్నారు. తెలంగాణలో ఏడాది కాలంగా కాంట్రాక్టర్ల ద్వారా పొరుగు సేవల కింద కండక్టర్లను తీసుకుంటున్నారు. ఈ విధానంలో ఒక్కో డిపో పరిధిలో కాంట్రాక్టర్ ఆర్టీసీకి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. డిపోకు రోజుకు ఎంతమంది కండక్టర్లు అవసరమో, అంతమందిని ఆ కాంట్రాక్టర్లే సమకూర్చాలి. డ్యూటీ సమయంలో టికెట్ ఛార్జీల వసూళ్లలో నగదు తేడా వచ్చినా, టికెట్ జారీ యంత్రం (టిమ్) పాడైనా, కాంట్రాక్టర్ చెల్లించిన డిపాజిట్ నగదు నుంచే రికవరీ చేస్తారు. ఈ కాంట్రాక్ట్ విధానాన్ని ఏపీఎస్ఆర్టీసీలో పైతం అమలు చేస్తే ఎలా ఉంటుందనే కోణంలో అధికారులు ముమ్మరంగా చర్చలు జరుపుతున్నారు. ప్రత్యామ్నాయంగా ఇంకా ఏవైనా మెరుగైన విధానాలు ఉన్నాయా అని కూడా ఆరా తీస్తున్నారు. ఈ అంశంపై త్వరలోనే ఓ స్పష్టమైన నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి.

కమల్ అమృత్ వాణి-276



సౌజన్యం మానవస్యైవ హృదయస్య విభూషణమ్
అన్యేషాం గౌరవం కుర్యాత్ స్వగౌరవం వివర్ధతే ॥
తాత్పర్యం. వినయం మనిషి వ్యక్తిత్వానికి సహజమైన అలంకారం.
ఎదుటివారిని గౌరవించడం వారి స్థాయిని మాత్రమే కాదు,మన సంస్కారాన్ని కూడా తెలియజేస్తుంది.చిన్నవారైనా, పెద్దవారైనా గౌరవంతో పలకరించడం మనలోని మంచితనానికి ప్రతిబింబం. ఇతరుల అభిప్రాయాలను వినడం,వారి గౌరవాన్ని కాపాడడం మంచి మానవ సంబంధాలకు పునాది.ఇతరులకు ఇచ్చే గౌరవం చివరకు మన స్వగౌరవాన్నే మరింత ఉన్నతం చేస్తుంది.

✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

పులివెందులలో అన్ని స్థానాల్లో టిడిపి పార్టీ విజయమే లక్ష్యంగా కార్యాచరణ

-మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయమే ధ్యేయం..
-పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 4

పులివెందుల మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం" అని నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి స్పష్టం చేశారు. ప్రొద్దుటూరులో రూ.30 వేల కోట్లతో జల జీవన్ తాగునీటి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ఈ నెల 5వ తేదీన ప్రొద్దుటూరుకు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా పులివెందుల నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేవటి సభను విజయవంతం చేయడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంపై విస్తృతంగా చర్చించారు. అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయమే





లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు లాయర్ కరుణాకర్ రెడ్డి చేయూత.

-మానవత్వపు అభయహస్తం -- దివ్యాంగ సమాజాన్ని ఆదుకునే నేస్తం.
-సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తమ్మిశెట్టి శ్రీనివాసులు.
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 4

ప్రముఖ వ్యాపారవేత్త, ఫైనాన్షియర్, సింగం వెంకటనారాయణరెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని, వికలాంగుల కమ్యూనిటీభవనంలో ఏర్పాటు చేసిన ఒక సంస్మరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తమ్మిశెట్టి శ్రీనివాసులు, ప్రముఖ సంఘసేవకులు నక్కలపల్లె కొండారెడ్డి, తదితరులు దివంగత నారాయణరెడ్డి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా లాయర్ కరుణాకర్ రెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. తదనంతరం స్వీట్లు, వండ్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన అభ్యుదయ కవి, సంఘసేవకులు నక్కలపల్లె కొండారెడ్డి మాట్లాడుతూ, సింహాద్రిపురం



మండలం ముసల్ రెడ్డిపల్లెకు చెందిన సింగం వెంకటనారాయణరెడ్డి భూస్వామిగా, ఫైనాన్షియర్ గా మంచి పేరుప్రఖ్యాతలు పొందారని, నగరిగుట్ట ప్రాంతంలో ఎంతోమంది పేదలకు నామమాత్రపు ధరలకే ఇళ్ల స్థలాలు విక్రయించారని, మధ్యతరగతి వారికి, నిరుపేదలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించే వారని, మానవతామూర్తిగా,



సేవాతత్పరుడిగా ప్రజాహిత కార్యక్రమాలు ఎన్నో చేపట్టారని, ఆయన జ్ఞాపకార్థం సింగం కుటుంబసభ్యులు దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సంఘసేవకులు వంగల వెంకట కొండారెడ్డి, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ రఫీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

వృషభాచలేశ్వరస్వామి ఆలయ ప్రాకార నిర్మాణానికి సీజీఫ్ నిధులు

-దేవాదాయ శాఖ మంత్రికి వినతిపత్రం.. సానుకూలంగా స్పందించిన మంత్రి



వేంపల్లె అక్టోబరు 4 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని పాపాఘ్ని నదీ తీరంలో ఎద్దులకొండపై వెలసిన శ్రీ వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం చుట్టూ ప్రాకార నిర్మాణ వనులు చేపట్టేందుకు సీఎఫ్‌జీ నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పి.వి. రమణ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఆదివారం నెల్లూరు పట్టణంలోని మంత్రి స్వగృహంలో ఆయనను కలిసి ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రాకార నిర్మాణ వనుల వివరాలను చైర్మన్ వివరించారు. ఆలయ ప్రాకార నిర్మాణానికి సీజీఫ్ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, రాబోయే సీజీఫ్ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వృషభాచలేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.అనంతరం దేవస్థానం ముఖ్య అర్చకులు శ్రీహరి ప్రవీణ్ ఆలయ సంప్రదాయ ప్రకారం మంత్రికి వేద ఆశీర్వచనం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యుడు సునీల్ పాల్గొన్నారు. కార్యక్రమ వివరాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ వెల్లడించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

-జడ్పీ పాఠశాల అభివృద్ధికి రూ.35 లక్షల డి ఎమ్ ఎఫ్ నిధులు మంజూరులి
-బీటెక్ రవి, మారెడ్డి లతా రెడ్డి
పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 4



పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలోని జడ్పీ పాఠశాలకు అదనపు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, బాలికల పాఠశాలలో షెడ్ నిర్మాణం చేపట్టేందుకు మొత్తం రూ.35 లక్షల డి ఎం ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి,పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి నల్లపురెడ్డిపల్లి పాఠశాలను సందర్శించిన సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపిన సమస్యలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, దృష్టికి తీసుకెళ్లి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.దీనిపై పులివెందుల పి ఆర్ ఐ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతిపాదనలు సమర్పించగా, జిల్లా కలెక్టర్, డి ఎమ్ ఎఫ్ టి చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి, రూ.35 లక్షల విలువైన వసులకు వరిపాలనా అనుమతి మంజూరు చేశారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలోనే పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి చొరవతో నల్లపురెడ్డివల్లి జడ్పీ పాఠశాల అభివృద్ధికి రూ.35 లక్షల డి ఎమ్ ఎఫ్ నిధులు మంజూరు కావడం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో విద్యార్థులకు అవసరమైన అదనపు మౌలిక వసతులతో పాటు, బాలికల పాఠశాలకు షెడ్ నిర్మాణం అందుబాటులోకి రానుంది. బీటెక్ రవి చొరవతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, మారెడ్డి లతా రెడ్డి సమన్వయంతో అతి తక్కువ సమయంలోనే నిధులు మంజూరు చేయించడం పాఠశాల అభివృద్ధికి మరింత ఊతమిచ్చింది.

అంకాలమ్మ కరుణించి కాపాడమ్మా

-ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి
పులివెందుల అర్బన్ అక్టోబర్ 4



పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ రానున్న దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే యధావిధిగా పూజ కైంకర్యాలు ఘనంగా నిర్వహించునున్న నేపథ్యంలో భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేయాలి

-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి:
-వైఎస్ మనోహర్ రెడ్డి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 4

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి రమేష్ నాయుడులి సూచించారు . ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో గ్రామ కమిటీ సభ్యులకు పార్టీ గుర్తింపు కార్డులను వైఎస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. పార్టీ కమిటీ సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే పార్టీ తరపున రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం ఉందని పేర్కొన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్



పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముని నాయుడు ,రమేష్,శ్రీకాంత్ , జనార్ధన్, బి మోహన్, ఈశ్వరయ్య, ముని ప్రకాష్, శ్రీనువాసుల నాయుడు, రామాంజనేయులు అరటి, శ్రీను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లే లక్ష్యం.. సామాజిక న్యాయమే మా ప్రభుత్వ విధానం

-బీసీల రాజకీయ ప్రాతినిధ్యం కోసం కట్టుబడి ఉన్నాం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
రాయచోటి, కదిలించే వార్త అక్టోబర్ 4:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బీసీలకు రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు సామాజిక న్యాయాన్ని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని జీవో నంబర్ 105, 1065 జారీ చేసిందని తెలిపారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఎన్నికలు జరగకపోయినా, బీసీలకు రిజర్వేషన్ దక్కకూడదనే కుట్రతో గోడ్డలి పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని మంత్రి విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుని బీసీలకు న్యాయం జరిగేలా చూస్తామని, వైసీపీ హయాంలో 34 శాతం రిజర్వేషన్ల కోసం కొట్టేసిన సుప్రీంకోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వెళ్లకుండా బీసీలకు చారిత్రాత్మక ద్రోహం చేశారని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న తమ సంకల్పం మారదని, బీసీలకు న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని తెలిపారు. 34 శాతం రిజర్వేషన్లతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇస్తే రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని, కులంతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

-బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలి

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వారి సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు. సమాజంలో వెనుకబడి ఉన్న బీసీల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పైకోర్టు తీర్పును గౌరవిస్తూ బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టులో న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని మంత్రి తెలిపారు. ఇది కేవలం రిజర్వేషన్ల అంశం మాత్రమే కాదని, బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాలుగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా వివిధ ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయని మంత్రి గుర్తు చేశారు. 1987లో బీసీలకు



20 శాతం, 1995లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. బీసీలకు రాజకీయ సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఈ విధానం కొనసాగుతోందన్నారు. బీసీలకు న్యాయం జరగాలి.. వారికి దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలి. 34 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన, న్యాయపరమైన మార్గాల్లో ముందుకు సాగుతుంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

కబడ్డీలో శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ -- జిల్లా జట్లకు 8 మంది ఎంపిక

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 4

శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్, మాసాపేట, రాయచోటి విద్యార్థులు కబడ్డీ క్రీడలో సత్తా చాటి అన్నమయ్య జిల్లా జట్లకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అన్నమయ్య జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికల్లో సబ్-జూనియర్ జట్టుకు . అఫీన్, కె . రెడ్డి ప్రసన్న, కె . మహా, ఎం . నిహారిక, వి . లీనా అల్ఫియా, జూనియర్ జట్టుకు స్ . అఫ్ఫిన్, జి . హస్నా నుస్రత్ ఎంపిక కాగా, స్ జిఫ్ ఖ-19 జిల్లా జట్టుకు కె . రెడ్డి ప్రవన్న ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో అన్నమయ్య జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థుల ప్రతిభపై పాఠశాల చైర్మన్ శ్రీ కె . పి . వి . సుబ్బయ్య గారు, ఎ .ఓ . శ్రీ రాయుడు , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్‌లో చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన



ప్రాధాన్యత ఇస్తున్నామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల సమగ్ర వికాసానికి విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, పట్టుదల, శారీరక దారుఢ్యం పెంపొందుతాయని తెలిపారు. "మా లక్ష్యం మంచి మార్కులు సాధించే విద్యార్థులను మాత్రమే కాకుండా, విద్య, క్రీడలు మరియు వ్యక్తిత్వ వికాసంలో రాణించే సంపూర్ణ వ్యక్తిత్వం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడం" అని పాఠశాల యాజమాన్యం తెలిపారు .

మహనీయుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆహ్వానం!

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 4

రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారిని విగ్రహావిష్కరణ కార్యక్రమ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, వీరుడు శ్రీ వడ్డే ఓబన్న గారి విగ్రహావిష్కరణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన సుగవాసి ప్రసాద్ బాబు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.



ఆదినారాయణ రెడ్డి వి శిఖండి రాజకీయాలు

-ఆదినారాయణ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది వైయస్ కుటుంబం,
-అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేది వైయస్ కుటుంబమే
-ఆదినారాయణ రెడ్డికి పూల అంగళ్ల సర్కిల్ లోనే పులివెందుల ప్రజలు కొట్టే రోజు కచ్చితంగా వస్తుంది
-పులివెందుల వైకాపా నాయకులు
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 4

జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వి ముమ్మాటికి శిఖండి రాజకీయాలేనని, అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేది వైయస్ కుటుంబమేనని పులివెందుల వైకాపా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని వైయస్ మనోహర్ రెడ్డి స్వగృహం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మునిసివల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప, రాష్ట్ర నూర్ భాషా చైర్మెన్ రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైస్ చైర్మెన్ హఫీజ్,లు మాట్లాడుతూ యర్రగుంట్లలో ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడింది ముమ్మాటికి వాస్తవాలేనని జమ్మలమడుగు నియోజకవర్గంలో డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ టాక్స్ అంటూ ప్రతి కాంట్రాక్టర్ నుంచి ప్రతి కంపెనీ నుంచి దౌర్జన్యాలతో బెదిరింపులతో ఫ్లైయాష్ దగ్గరనుంచి సోలార్ కంపెనీ ల వరకు పైసా వసూల్ చేయడం ప్రజలందరికీ తెలుసునని, అధికారంలో ఉంటే పైసా వసూల్ లేకుంటే ఆపరేషన్ పరార్ పరిస్థితులేనని, వైయస్ కుటుంబాన్ని విమర్శించే అర్హత ఆది నారాయణకు లేదని, ప్రతి సారి పులివెందుల ప్రజల సెంటిమెంటను ఎమోషనను కించపరుస్తున్న ఆదినారాయణ రెడ్డికి పూల అంగళ్ల సర్కిల్ లోనే పులివెందుల ప్రజలు ప్యాంట్ ఊడదీసి కొట్టే రోజు కచ్చితంగా వస్తుందని, ఆదినారాయణ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది వైయస్ కుటుంబం, గతంలో వైయస్ కుటుంబం అండ లేకపోయిఉంటే ఆయన గతి ఏంటో, దారి ఖర్చుల దగ్గర నుంచి ఎన్నికల ఖర్చు వరకు వైయస్ కుటుంబమే మీకు అండగా ఉందన్న వాస్తవం అప్పటి ఉమ్మడి జిల్లా ప్రజల అందరికి తెలుసునని, డ్రగ్స్ కేసులో రెడ్ హ్యాండెడ్ గా దొరికిన కొడుకును గాడిలో పెట్టుకోలేని ఆది జగన్ చెల్లి గురించి కుటుంబం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, జగన్ రెడ్డి మీద తప్పుడు కేసులు ఎన్ని ఏవిధంగా నమోదు అయ్యాయో రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుసునని, రాష్ట్రంలో జగనను జిల్లాలో అవినాషను రాజకీయంగా ఎదుర్కోలేక ఏ ఎన్నిక వచ్చిన వివేకా కేసును తెర మీదకు తీసుకువచ్చి దద్దమ్మ



రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని, అధికారంలో లేనప్పుడు ఒక్క రోజు కూడా జిల్లా పరిసరాల్లో కనిపించని నువ్వు అధికారంలో ఉన్నప్పుడు శిఖండి రాజకీయాలు చేస్తున్నారని, రాష్ట్రం లో ఎన్నిఉంటే అన్ని పార్టీలు మారిన ఘనత ఆదినారాయణ రెడ్డి దని, పోలీసులను అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాదు దమ్ము ధైర్యం ఉంటే సమయం వేదిక చెప్పు ఏరకమైన చర్చకైనా సిద్ధమని వైకాపా నేతలు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి,కనక, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పదవులు ముగిసినా.. ప్రజాసేవకు ముగింపు లేదు!

-గాలివీడు మండల మాజీ ప్రజాప్రతినిధులను దుశ్శాలువాలతో సత్కరించిన శ్రీకాంత్‌రెడ్డి
రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 4

ప్రజల కోసం అంకితభావం తో పనిచేసిన ప్రజాప్రతినిధుల సేవలను ఎప్పటికీ మరువలేమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఇటీవల పదవీకాలం పూర్తయిన గాలివీడు మండల తాజా మాజీ ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, మాజీ జెడ్పీటీసీ ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లను ఆయన ఘనంగా సత్కరించారు. దుశ్శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రజాప్రతినిధులకు పదవులు వస్తుంటాయి.. పోతుంటాయి కానీ ప్రజల కోసం చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. పదవీకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసిన మాజీ ప్రజాప్రతినిధుల సేవాభావం అభినందనీయమన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రజలతో మమేకమై పనిచేసిన మాజీ ప్రజాప్రతినిధులు వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కూడా విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు.





అధికారం ఉన్నప్పుడు మాత్రమే కాదు.. పదవులు లేని సమయంలోనూ ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వాములు కావడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని అన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తమ పదవీకాలంలో అందించిన సేవలను శ్రీకాంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరాభిమానాలను సంపాదించుకున్న నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పదవులు పూర్తయినా ప్రజలతో బంధం కొనసాగించాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ వైఎస్సార్‌సీపీకి మరింత బలం చేకూర్చాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.వైఎస్ఆర్ సిపి స్టేట్ లీగల్ సెల్ కో ఆర్డినేటర్ జల్లా సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, మాజీ ఎంపిపి బండి చిన్నరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గుమ్మా అమరనాధ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉమావతిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

వైసిపి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి

-గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన వైసిపి సీనియర్ నాయకులు
వేముల కదిలించే వార్త అక్టోబర్ 4

రానున్న స్థానిక సంస్థల పంచాయతీ, ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలలో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడుల పని చేయాలని వేముల మండల వైసీపీ నాయకులు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వేముల మండలం చాగలేరు, కొత్తపల్లి ఉ అమ్మయ్య గారి వల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనీ గ్రామ మరియు అనుబంధ విభాగ కమిటీలకు సంబంధించిన సభ్యులకు వారి గుర్తింపు కార్డులను మాజీ జెడ్పీటీసీ భయపరెడ్డి, పొల్యూషన్ బోర్డు మాజీ డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి యాదవ్, సీనియర్ నాయకుడు నారాయణ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేయడం





జరిగింది. అలాగే ప్రతి కార్యకర్త రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం కష్టపడి పనిచేసి జగనన్నకు వేముల మండలంలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ ,జడ్పిటిసి అన్ని స్థానాలు గెలిచి బహుమతి ఇద్దామని చాగలేరు, కొత్తపల్లి, అమ్మయ్యగారి పల్లె గ్రామపంచాయతీ నాయకులకు చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

పార్టీ శ్రేణులను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటాం.



-ఎంపీ మిథున్‌రెడ్డి, వైఎన్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి.
రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 4

పట్టణంలోని 11వ వార్డులో వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి షబ్బీర్ నివాసంలో ఆదివారం సాయంత్రం రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని,నాయకులు,కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధమే పార్టీకి బలమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులను సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటామని, కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వాములుగా ఉంటామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ



పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో వైఎన్ఆర్‌సీపీ పట్టణ కన్వీనర్ నవాజ్, నాయకులు జాకీర్, గౌస్ ఖాన్, నవరంగ్ నిస్సార్, యూసుఫ్, షఫీఉల్లా, నిస్సాన్,ఎన్ ఎన్ బాషా,జయచంద్రా రెడ్డి,బసిరెడ్డి,సోనీరాజ్ ఖలీమ్, సైదియా నియాజ్, రూపేష్,రఫిక్, తదితరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు నగరాభివృద్ధి పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

-రూ. 14 కోట్లతో వేగంగా సాగుతున్న రోడ్ల విస్తరణ, డ్రైనేజీలు, వీధి దీపాల పనులు
-అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లా కేంద్రాన్ని తీర్చిదిద్దుతామని వెల్లడించిన ఎంపీ, ప్రసాదరావు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ రావు
చిత్తూరు కదిలించే వార్త అక్టోబర్ 4

చిత్తూరు జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు నగరాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన నాయకత్వంలో జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం ప్రగతి పథం వైపు వేగంగా అడుగులు వేస్తోందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ రావు సంయుక్తంగా ప్రకటించారు. నగర అభివృద్ధికి చిత్తూరు ప్రజలు అందిస్తున్న సహకారం ఎన్నటికీ మరువలేనిదని వారు కొనియాడారు. చిత్తూరు నగరంలో రూ. 14 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, మరియు వీధి దీపాల ఏర్పాటు వనుల వురోగతిని ఆదివారం ఎంపీ, ఎమ్మెల్యేలు స్వయంగా పరిశీలించారు. అనంతరం, నగర కూటమి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జులు, ప్రభుత్వ అధికారులుతో కలిసి వీధుల్లో నడుస్తూ, ప్రజలతో మమేకమయ్యారు. పనుల నాణ్యతను, వేగాన్ని పరిశీలిస్తూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా కూటమి ప్రభుత్వం

ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. రూ. 14 కోట్ల నిధులతో ప్రస్తుతం జరుగుతున్న మౌలిక వసతుల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో చిత్తూరు జిల్లా కేంద్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, అన్ని హంగులతో కూడిన సుందర నగరంగా తీర్చిదిద్దడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న ప్రోత్సాహంతో చిత్తూరు రూపురేఖలు మారబోతున్నాయని, ఈ మహా యజ్ఞంలో ప్రజలు, వ్యాపారస్థులు మరికొంత కాలం ఓపికతో సహకరించాలని వారు కోరారు.

కోర్టు భవనాలు పగలగొట్టేంత అద్వాన్న స్థితిలో లేవు.

-కోర్టు భవనాలను పరిశీలించిన
-కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్. రామ్ గోపాల్.
రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 4



రాయచోటి పాత కోర్టు భవనాలను కూల్చివేసి అదే స్థానంలో నూతన భవనాలను నిర్మించాలని వచ్చిన ప్రతిపాదనను పరిశీలించడానికి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ రామ్ గోపాల్ ఆదివారం ఉదయం 11 గంటలకు రాయచోటి కోర్టు భవనాల వద్దకు వచ్చి పరిశీలించారు. కోర్టు భవనాలను పరిశీలించిన అనంతరం ఆయన ఒకింత ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భవనాలు కూల్చే అంతగా అద్వాన్న స్థితిలో లేవని మైనర్ రిపేర్లు చేస్తే మరో 20 సంవత్సరాలు పాటు పాత బిల్డింగ్ లోనే రాయచోటి కి సంబంధించిన మూడు కోర్టులను జరపవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అవ్వటికప్పుడు రోడ్లు భవనాల శాఖ డి. ఈ. ని పిలిపించి బిల్డింగ్ వనికిరాదని ఎవరు సర్టిఫై చేశారని ఆరా తీశారు. అవసరమైతే రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఒక ప్రత్యేక టీం ద్వారా మరింత లోతుగా బిల్డింగ్ పై అధ్యయనం చేయించి రిపేర్లు చేయించిన అనంతరం ఐదవ జిల్లా జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇక్కడే జరిగే విధంగా ఏర్పాట్లు చేసుకుందామని రాయచోటి న్యాయవాదులతో ఆయన అన్నారు. అవసరం అనుకుంటే ప్రస్తుతం నూతన బిల్డింగ్ లో జరుగుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి కోర్టును జరువుకుందామని న్యాయమూర్తి అన్నారు. పూర్తి సమాచారంతో న్యాయవాదులు ఒక రిప్రజెంటేషన్ ఇవ్వాలని ఆయన సూచించారు.

-ఈ స్థలం కోర్టుకు పనికిరాదు!!

నూతన కోర్టు భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం కేటాయించామని చెబుతున్న వరిగ గుట్టల్లో రాయచోటికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ రామ్ గోపాల్ పరిశీలించారు. భవనాల నిర్మాణం కంటే చదును చేయడానికి ఎక్కువ బడ్జెట్ అవసరం అవుతుందని రాయచోటికి దూరంగా ఉండే ఈ ప్రాంతం లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని ఇది కోర్టుకు అనుకూలమైన ప్రాంతం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంట రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జ్ సుమలత, సీనియర్ సివిల్ జడ్జ్ ప్రసూన, జూనియర్ సివిల్ జడ్జ్ సుయోధన, లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్ రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష, ఉపాధ్యక్షులు లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శి సిద్దయ్య, ట్రెజరర్ ఖుష్ణమా, స్పోర్ట్స్ సెక్రటరీ టీవీ రమణ, రాయచోటి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ రెడ్డి, భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.ఆనంద్ కుమార్, రాయచోటి ఐ ఏ ఎల్ అధ్యక్షులు యు.ధనుంజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏం.ఖాదర్ బాషా న్యాయవాదులు నిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

మాదిగ ఉద్యోగుల సమాఖ్య నూతన కమిటీ కి ఘన సత్కారం

-మాదిగ ఉద్యోగుల సమస్యల పైన శక్తివంచన లేకుండా పని చేస్తాంలి--
-మాదిగ ఉద్యోగుల నాయకులు




పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 4

పులివెందుల: మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని మాదిగ ఉద్యోగుల నాయకులు పేర్కొన్నారు. పులివెందుల ప్రాంతానికి చెందిన జేసీ రామాంజనేయులు, రామసుబ్బయ్య, రవీంద్ర, గంగాధర్, రిగ్గర్ రవిలను మాదిగ ఉద్యోగుల సమాఖ్య కమిటీలో వివిధ బాధ్యతలకు నియమించిన సందర్భంగా పులివెందుల పట్టణంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మాదిగ ఉద్యోగులు నూతనంగా నియమితులైన నాయకులను దుశ్శాలువలు కప్పి, పూలగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాఖ్య కమిటీలో బాధ్యతలు అప్పగించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన నాయకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. మాదిగ ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, పదోన్నతులు, ఉద్యోగ భద్రత, సేవా సంబంధిత సమస్యల వరిష్కారంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ ఐక్యంగా ఉండి సమాజ అభ్యున్నతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ప్రాంతానికి చెందిన మాదిగ ఉద్యోగులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హైర్ రామకృష్ణ, రక్తనిధి రాజు, న్యాయవాది హరిప్రసాద్, అడవి రాముడు, శ్రీనివాసులు, రాజు, డాన్స్ రాజా, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, వ్యవహరించాలి

-శాంతిభద్రతల పరిరక్షణకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
-బ్రాహ్మణపల్లిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం
-రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
-పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజులి



పులివెందుల క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 4

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పురుషోత్తం రాజు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాల వట్ల అప్రమత్తత, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికాకుండా అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు అందుబాటులో ఉన్న పోలీసు సేవలను వినియోగించుకోవాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలు తీసుకోండి. కమిషనర్ .జయకృష్ణ.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త అక్టోబర్ 4



తిరుపతిలో నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక నిబంధనలు పాటించకుండా జరుగుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆదేశించారు. ఆదివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న భవన నిర్మాణ పనులను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. నగరంలో జరుగుతున్న భవన నిర్మాణాలను అధికారులు సిబ్బందితో కలసి పరిశీలించాలని తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు ఉన్నాయా నిబంధనల మేరకు పనులు జరుగుతున్నాయా? అనే విషయాలను అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడితే వెంటనే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా ఏవైనా నిర్మాణాలు జరిగినట్లు తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనర్ వెంట ఇంచార్జి డిసిపీ మూర్తి, టిఫివో వంశీ, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు, తదితరులు ఉన్నారు.

ఆపదలో పేద కుటుంబాలకు ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ అండ

-సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా



పుత్తూరు రూరల్ కదిలించే వార్త 4 అక్టోబర్

తిరుపతి జిల్లా నగిరి నియోజవర్గం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కృషితో నారోగ్యంతో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి అన్నారు. పుత్తూరు టీడీపీ కార్యాలయంలో జరిగిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ, వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం కొంత ఊరట కలిగిస్తోందన్నారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని షణ్ముగం రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ యుగంధర్, మాజీ రూరల్ పార్టీ అధ్యక్షులు కరుణా యాదవ్, రూరల్ పార్టీ అధ్యక్షులు బాలాజీ, తడుకు మాజీ సర్పంచ్ బొబ్బిలి యాదవ్, ప్రసాద్ నాయుడు, రమేష్ నాయుడు, అయ్యప్ప రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, రమేష్, కుమార్, హమీద్ భాషా, నాగరాజు యాదవ్, వేలు, వెంకటేష్, రాజ్‌కుమార్, మాధవ్తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు ఈ నెల 13 చివరి గడువు

-విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి


వేంపల్లె అక్టోబరు 4 (కదిలించే వార్త):



వేంపల్లె వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉష శ్రీ, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ నాగేంద్ర తెలిపారు. ప్రవేశాలకు ఈ నెల 13వ తేదీతో గడువు ముగియనుందని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసిన వారు ప్రవేశాలకు అర్హులని, వయోపరిమితి లేదని వివరించారు. బీఏలో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్; బీఎస్సీలో ఎంపీసీ, బీజెడ్సీ, ఎంపీసీఎస్; బీకాంలో కంప్యూటర్స్; బీ.లిబ్‌లో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 94919 47599, 94940 81882 నంబర్లను సంప్రదించాలని లేదా ఎఎఎ.ఎతిుశీబ.ఖఎ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

మద్యం దుకాణాల లైసెన్సుల కోసం అక్టోబర్ 6వ తేదీ వరకు గడువు

-ఎక్సైజ్ సీఐ



చిన్నారెడ్డి పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026--27 సంవత్సరానికి సంబంధించి మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం ఐదు మద్యం దుకాణాలను కేటాయించినట్లు ఆయన తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నాలుగు, లింగాల మండలంలో ఒకటి, గీత కార్మికులకు కేటాయించిన కోటాలో చక్రాయపేటలో ఒకటి ఉన్నట్లు తెలిపారు. 50 వేల జనాభా ఉన్న ప్రాంతాల్లో కనీసం నాలుగు దరఖాస్తులు, 50 వేలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో కనీసం ఆరు దరఖాస్తులు ఉండేలా ప్రభుత్వం నిబంధనలు రూపొందించిందన్నారు.మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబర్ 6వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు విధించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ.3 లక్షల దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒక అభ్యర్థి ఒకే దుకాణానికి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించవచ్చని, అలాగే వివిధ దుకాణాలకు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.అక్టోబర్ 8వ తేదీన కడప కలెక్టరేట్ కార్యాలయంలో లక్కీడిప్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం పులివెందుల ఎక్సైజ్ సీఐ చిన్నారెడ్డిని 9866609927 నంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

వేంపల్లెలో ఘనంగా దసరా ఉత్సవాలు

-11 నుంచి 20 వరకు శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

-వివిధ అవతారాల్లో అమ్మవారి దర్శనం.. 20న వైభవంగా గ్రామోత్సవం

వేంపల్లె అక్టోబరు 4 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ దుర్గమ్మ దేవస్థానంలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ముందుగా ఆలయ అర్చకులు శాకల్య విష్ణుశర్మ ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో ఆహ్వాన పత్రికలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భాగంగా పది రోజుల పాటు అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ శ్రీ దుర్గమ్మ తల్లిని వివిధ అవతారాల్లో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

-20న వైభవంగా గ్రామోత్సవం

దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా అక్టోబరు 20వ తేదీన శమీదర్శనం అనంతరం శ్రీ దుర్గమ్మ అమ్మవారి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు రవికుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవాయిద్యాలు, బాణసంచా నడుమ గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాలకు భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



సీఎం సభకు వేంపల్లె నుంచి భారీగా తరలిరావాలి

-కూటమి శ్రేణులకు టీడీపీ మండల ఇన్‌చార్జి రఘునాథ్‌రెడ్డి పిలుపు

వేంపల్లె అక్టోబర్ 4 (కదిలించే వార్త):

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం ప్రొద్దుటూరులో పాల్గొనే సభను విజయవంతం చేసేందుకు వేంపల్లె మండలం నుంచి టీడీపీ శ్రేణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని టీడీపీ మండల ఇన్‌చార్జి రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం సభ ఏర్పాట్లు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో తరలించే అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం నుంచి టీడీపీ, కూటమి శ్రేణులు సమన్వయంతో ప్రొద్దుటూరుకు చేరుకుని సభలో పాల్గొనాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా గ్రామాలకు తాగునీటి సరఫరా కల్పించే పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ప్రాధాన్యత ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు చేపడుతున్న పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేంపల్లె మండలం నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి శ్రేణులు పాల్గొనేలా నాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు.కూటమి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కదిలి సభను విజయవంతం చేయాలని, ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చేలా సమన్వయం చేసుకోవాలని రఘునాథ్‌రెడ్డి కోరారు. సమావేశంలో టీడీపీకి చెందిన వలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సేవకు మారుపేరు దేరంగుల వెంకటసుబ్బయ్య

-సేవా రత్న అవార్డుకు వెంకటసుబ్బయ్య అర్హుడు

-రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి

వేంపల్లె అక్టోబరు 4 (కదిలించే వార్త):

వేంపల్లెకు చెందిన ప్రముఖ సంఘ సేవకుడు, 'అమ్మ' అనాథ వృద్ధాశ్రమం నిర్వాహకుడు దేరంగుల వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర ప్రభుత్వం సేవా రత్న అవార్డును అందించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఆదివారం వేంపల్లె రాజీవ్ కాలనీలోని 'అమ్మ' అనాథ వృద్ధాశ్రమంలో వెంకటసుబ్బయ్య సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. రాయచోటికి చెందిన కీర్తిశేషులు మాసగాని రామచంద్రయ్య, నారాయణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తెలు సునంద, మాధవి ఆధ్వర్యంలో ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని తులసిరెడ్డి సంస్థ తరపున సత్కరించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ 'మానవసేవే మాధవసేవ' అనే స్ఫూర్తితో వెంకటసుబ్బయ్య సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని అన్నారు. మానవత్వానికి ప్రాధాన్యత తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అనాథలు, వృద్ధుల కోసం సేవలందిస్తున్న వెంకటసుబ్బయ్య వంటి వ్యక్తులు ఉండటం అభినందనీయమన్నారు.వెంకటసుబ్బయ్య గత 30 ఏళ్లుగా ప్రభుత్వ సహకారం లేకుండానే దాతల సహకారంతో 'అమ్మ' అనాథ వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులు, అనాథలకు వసతి, ఆహారం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తులసిరెడ్డి తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను సమాజం, ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.వెంకటసుబ్బయ్య సేవలను గుర్తించి సేవా రత్న అవార్డుకు ఆయన పేరును పరిశీలించాలని, మండల, జిల్లా అధికారులు ప్రభుత్వానికి సిఫారసు చేసి అవార్డు అందేలా కృషి చేయాలని తులసిరెడ్డి కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లె మండల అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు, మహీధర్ తేజ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో కూడా భారీ అవినీతి ఎన్.గొల్లపల్లె ప్రాథమిక పాఠశాల-సిపిఐ

-నాడు--నేడు పనులు చేసినా నేడు భయానక పరిస్థితులు:- సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్

బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త అక్టోబర్ 4



బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని ఎన్.గొల్లపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తీవ్ర భయాందోళనల మధ్య విద్యాభ్యాసం చేయాల్సిన దుస్థితి నెలకొందని సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచడం కోసం నాడు--నేడు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, ఎన్.గొల్లపల్లె ప్రాథమిక పాఠశాల పరిస్థితి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆయన విమర్శించారు. పాఠశాల పరిసరాలు మురికి కూపంలా మారి, విద్యార్థుల ఆరోగ్యానికి, భద్రతకు ప్రమాదకరంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాల ఆవరణలో పారిశుధ్య లోపాలు, మురుగు నీరు నిలిచిపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు కనీస పర్యవేక్షణ కూడా చేయకపోవడం దారుణమన్నారు. చిన్నారులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లి తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుతారా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొందన్నారు. నాడు--నేడు పేరుతో పనులు చేపట్టి, వాటి నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయడం వల్లే నేడు పాఠశాల మరుగుదొడ్లు భయానక పరిస్థితికి చేరిందని ప్రభాకర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఏర్పడే వరకు అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాల పరిస్థితిపై వెంటనే ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పరిశీలన చేసి, సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాఠశాల ఆవరణను పూర్తిగా శుభ్రపరచి, మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని కోరారు. అలాగే నాడు--నేడు పనుల నాణ్యత, వాటి ప్రస్తుత వరిస్థితిపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి నాశరకంగా పనులు చేసిన కాంట్రాక్టర్ పై ఎలాంటి నాశరకమైన పనులను ఎంకరేజ్ చేసిన ఇంజనీర్లపై తక్షణమే చర్యలు తీసుకోని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేవడతామని పెద్దల్లపల్లి ప్రభాకర్ హెచ్చరించారు.

నిశ్చితార్థ వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా

కడప అక్టోబర్ 4 కదిలించే వార్త



కడప నగరంలోని వైట్ హౌస్ ఫంక్షన్ హాల్‌లో గౌస్ వీర్ కుమారుడు జబీబుల్లా నిశ్చితార్థ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప నగర మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ నిశ్చితార్థ వేడుకల్లో 28వ డివిజన్ టీడీపీ యువ నాయకులు అబ్దుల్లా, అహ్మద్ వలి, అల్లా ప్రకాష్, ఖలీలుల్లా, సత్తార్, నూర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

-వైయస్సార్సీపి, అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 4



సింహాద్రిపురం మండల పరిధిలో ప్రజలకు ఏ సమస్య తలెత్తిన నా దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని సింహాద్రిపురం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సింహాద్రిపురం మండలం వైయస్సార్సీపి, అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లోమడ గ్రామంలో రైతుల సౌకర్యార్థం తోటల దగ్గరకు దారి కావాలని రైతులు కోరడంతో వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించి వారిసమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే గ్రామంలోని నాయకులు అందరినీ కలవడం జరిగింది.ఇటీవల ంఎ కాలనీ లో మరణించిన పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చలో విజయవాడను విజయవంతం చేయాలి–జలగం కుమారస్వామి

-రైతు ర్యాలీ, సభకు అధిక సంఖ్యలో రైతులు తరలిరావాలి

ఏలేశ్వరం,అక్టోబర్ 4 (కదిలించే వార్త)

ఏలేశ్వరం మండలం చిన్నింపేటలో భారతీయ కిసాన్ సంఘ్ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బీకేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు జలగం కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జలగం కుమారస్వామి మాట్లాడుతూ ఈ నెల 6న విజయవాడలో నిర్వహించనున్న రైతు ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యత, రైతు శక్తిని నిరూపించాలని కోరారు. జిల్లా నుంచి ఎంతమంది రైతులు విజయవాడకు తరలివస్తున్నారు, ఎన్ని బస్సులు ఏర్పాటు చేశారనే వివరాలను జిల్లా అధ్యక్షుడు రాసంశెట్టి రాజా, జిల్లా కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి పైడికొండల శివాజీ మాట్లాడుతూ విజయవాడకు వచ్చే రైతులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నీలగిరి చిట్టిబాబు, కోశాధికారి కంపరపు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యల్లపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో పితృపక్షాల భోజన కార్యక్రమం

-పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

పిఠాపురం అక్టోబర్ 04 (కదిలించే వార్త) :

పిఠాపురం నియోజకవర్గంలోని ప్రసిద్ధ పాదగయ క్షేత్రం శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పితృపక్షాల భోజన కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలవల్లి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.కార్యక్రమానికి ముందుగా తుమ్మలపల్లి రమేష్ పాదగయ క్షేత్రంలోని గణపతి, దత్తాత్రేయ స్వామి, శ్రీ కుక్కుటేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఈవో దగ్గరుండి ఆలయ దర్శన ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక పూజల అనంతరం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పితృపక్షాల భోజన కార్యక్రమంలో రమేష్ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. పితృదేవతలనుస్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో



పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు, ఈవో దగ్గరుండి తుమ్మలవల్లి రమేష్‌కు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం శ్రీ కుక్కుటేశ్వర స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మలవల్లి రమేష్ మాట్లాడుతూ పితృపక్షాల సమయంలో తమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్షేత్రాల్లో పితృపక్షాల భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారని



తెలిపారు.పితృదేవతలను స్మరించుకుంటూ భక్తులకు అన్నదానం చేయడం ద్వారా ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని చాటుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నం వడ్డించడం తనకు సంతోషంగా ఉందని రమేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా రక్షణ దళ సభ్యులు మేడిబోయిన శ్రీను, కాయల మణికంఠ, అంకం ఓం కృష్ణ, గోకేడ ప్రసాద్, జీవీ నాయుడు, గోకేడ రమణ, కొలమూరు బుజ్జి, గుంటముక్కల పెద్ద తదితరులు పాల్గొన్నారు

వరుపుల సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మలపల్లి రమేష్

ఏలేశ్వరం అక్టోబర్ 4 (కదిలించే వార్త):

ఇటీవల జనసేన పార్టీలో చేరిన ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యుడు వరుపుల సుబ్బారావును జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.లింగంపర్తిలోని సుబ్బారావు స్వగృహానికి వెళ్లిన రమేష్ ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.జనసేన పార్టీలోకి సుబ్బారావు చేరిన సందర్భంగా ఇరువురు పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జనసేన రక్షణ దళ్ సభ్యుడు మేడిబోయిన శ్రీను,జిల్లా కార్యదర్శి



సూరంపాలెం బాలు, దాడి చిన్న బుజ్జి, పాఠంశెట్టి రమేష్,అంకం ఓం కృష్ణ,బండారు చక్రధర్,కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, రేవూరి శ్రీను, కొలమూరు బుజ్జి, ముడే దుర్గబాబు జనసేన పార్టీ



నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరల పెంపు

-కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత మలిరెడ్డి పాపారావు తీవ్ర విమర్శలు

గండేపల్లి అక్టోబర్ 4 (కదిలించే వార్త):

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నేడు నీటిమూటలయ్యాయని . ఒకవైపు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా, మరోవైపు రోజురోజుకూరాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసీపీ రాష్ట్ర బూత్ కమిటీల విభాగం కార్యదర్శి మలిరెడ్డి పాపారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వాడే బియ్యం, వంటనూనెలు, కాయగూరల ధరలు మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయాయని మండిపడ్డారు.బహిరంగ మార్కెట్లో ధరలు సామాన్యుడికి అందుబాటులో లేక చుక్కలు చూపిస్తున్నాయని,దారుణమైన ధరల పెంపుతో పేద కుటుంబాల బతుకులు భారంగా మారాయని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్య జీవితంలో అతిముఖ్యమైన వస్తువుల ధరలను అదుపు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు.సబ్సిడీ ద్వారా సరుకులు అందించి పేదలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ధరల నియంత్రణను గాలికొదిలేసిందని ఆయన ఆరోపించారు.తక్షణమే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు



మంత్రి సత్యకుమార్ చొరవ.. సంస్కృతి సేవా సమితి

సహకారం.. ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

-మంత్రి సత్యకుమార్ చొరవతో ధర్మవరం యువతకు ఉచిత డిఫెన్స్ శిక్షణ...

-మంత్రి సత్యకుమార్ చొరవతో, ఇకనుండి ప్రతి ఏటా 100 మందికి ఉచిత శిక్షణ...

-దేశసేవలో అడుగుపెట్టాలనుకునే ధర్మవరం యువతకు సువర్ణావకాశం

-ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

-మీ కల దేశసేవ అయితే.. ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి.

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 04:--

ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ వంటి రక్షణ, భద్రతా రంగాల్లో ఉద్యోగాలు సాధించి దేశసేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న ధర్మవరం నియోజకవర్గ యువతకు మంచి అవకాశాన్ని కల్పించేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన కార్యాలయం తెలిపింది. ఆర్థిక పరిస్థితులు ప్రతిభావంతులైన యువతకు శిక్షణకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో సంస్కృతి సేవా సమితి సహకారంతో, తిరుపతికి చెందిన ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలకు అవసరమైన ఉచిత శిక్షణ అందించేందుకు కార్యక్రమాన్ని రూపొందించినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.

-ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో...

దేశ రక్షణ, ప్రజా భద్రత, ప్రభుత్వ సేవా రంగాల్లో ఉద్యోగాలు సాధించాలనే ఆసక్తి ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతలో అనేకమంది ఆర్థిక కారణాలతో నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వాన్ని పొందలేకపోతున్నారని, అలాంటి వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ప్రతిభ, ఆసక్తి, అర్హత ఉన్న యువతను గుర్తించి వారికి ఉద్యోగ నియామక ప్రక్రియకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ద్వారా వారి లక్ష్య సాధనకు అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపింది.

-ఉద్యోగ ఎంపిక ప్రక్రియకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ...

ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ తదితర రక్షణ, భద్రతా రంగాల ఉద్యోగ నియామకాల్లో విద్యార్హతలతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, పరుగు, శారీరక సామర్థ్య పరీక్షలు, రాత పరీక్షలు, ఎంపిక ప్రక్రియపై అవగాహన వంటి అంశాలు కీలకంగా ఉంటాయని మంత్రి కార్యాలయం పేర్కొంది. అభ్యర్థుల లక్ష్యానికి అనుగుణంగా అవసరమైన శిక్షణ, అభ్యాసం, మార్గదర్శకత్వం అందించేలా ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపింది.

-గత శిక్షణతో అద్భుత ఫలితాలు.. 236 మందికి 220 మందికి ఎంపిక...

ప్రతి ఏటా 100 మందికి ఉచిత శిక్షణ... ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గ యువతకు ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ద్వారా అందించిన శిక్షణ మంచి ఫలితాలను ఇచ్చిందని మంత్రి కార్యాలయం గుర్తుచేసింది. ఇటీవల నిర్వహించిన అగ్నివీర్ అభ్యర్థుల పరీక్ష/ఎంపిక ప్రక్రియలో 236 మంది అభ్యర్థులు హాజరు కాగా, వారిలో 220 మంది ఎంపిక కావడం ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా యువతకు అందుతున్న మార్గదర్శకత్వానికి నిదర్శనమని మంత్రి కార్యాలయం పేర్కొంది. ఈ విజయాన్ని మరింత విస్తరించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 100 మంది యువతను ఎంపిక చేసి ఉచితంగా శిక్షణ అందించే విధంగా ఎస్వీ డిఫెన్స్ అకాడమీతో అనుసంధానం చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల ద్వారా స్థిరమైన భవిష్యత్తును నిర్మించుకునేలా వారిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి కార్యాలయం పేర్కొంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత కూడా ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని తమ ప్రతిభను నిరూపించుకునేలా కార్యక్రమాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపింది.

-దేశసేవ చేయాలనే ఆకాంక్ష ఉన్న యువతకు విలువైన అవకాశం...

దేశ రక్షణలో భాగస్వాములు కావాలనే ఆకాంక్ష ఉన్న యువతకు ఇది ఒక విలువైన అవకాశమని, శిక్షణ కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం సూచించింది. ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ వంటి రక్షణ, భద్రతా రంగాల్లో ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్న ధర్మవరం నియోజకవర్గ యువత ముందుకు వచ్చి ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

-ప్రతి అర్హత కలిగిన యువతకు సమాచారం చేరేలా అవగాహన...

అర్హత, ఆసక్తి ఉన్న ప్రతి యువతకు ఈ అవకాశంపై సమాచారం చేరేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని నిర్వాహకులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించినట్లు ఆయన కార్యాలయం తెలిపింది. యువత తమలోని ప్రతిభను గుర్తించి క్రమశిక్షణ, పట్టుదలతో శిక్షణ పొందితే రక్షణ, భద్రతా రంగాల్లో ఉద్యోగాలను సాధించి కుటుంబంతో పాటు ధర్మవరం ప్రాంతానికి కూడా గర్వకారణంగా నిలవగలరని మంత్రి కార్యాలయం పేర్కొంది. వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మల్లిఖార్జున -- 7998256789, నరేంద్ర -- 9490442576

చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం మండలం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొలకనూరి రాజేష్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు శ్రేయాన్స్ రామ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎమ్మెల్యే తనయుడు ఎస్సార్సీ ఎమ్డీ అమిలినేని యశ్వంత్, దేవినేని అవినాష్, టీడీపీ సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు



వర్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన కుటుంబ సభ్యులకి ఎమ్మెల్యే థామస్

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 4 అక్టోబర్



వెదురుకుప్పం మండలం గొడుగుచింత పంచాయతీ గొడుగు చింత గ్రామంలో ఇటీవల మరణించిన తెలుగుదేశం నాయకుడు ఎన్ వర్మ కర్మక్రియలు కార్యక్రమానికి విచ్చేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిభరోసా కల్పించిన గంగాధరనెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్.డాక్టర్ వి ఎం థామస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొన్న యుగంధర్, మండల టిడిపి అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండయ్య, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మరకాలకుప్పం సుధాకర్, సర్పంచ్ కటారి మోహన్, సీనియర్ తెలుగుదేశం నాయకుడు తాతిరెడ్డి జైచంద్రారెడ్డి, మధు, సునీల్, వెంకటేష్ నాయుడు, దాము, చిరంజీవి నాయుడు, రాజాజీ ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

సౌత్ జాన్ రోల్ బాల్ ఛాంపియన్షిప్ గా తమిళనాడు

తిరుపతి కదిలించే వార్త అక్టోబర్ 4



తిరుపతిలో స్థానిక శ్రీనివాస క్రీడా సముదాయంలో జరిగిన సెవెంత్ మినీ సౌత్ జోన్ రోల్ పోటీలలో తమిళనాడు జట్లు ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నాయి. ఈ పోటీలకు ఆంధ్ర తెలంగాణ తమిళనాడు పుదుచ్చేరి అండమాన్ రాష్ట్రాల నుంచి అండర్ 11 బాలబాలికల 12 జట్లు ప్రాతినిధ్యం వహించాయి. తుది పోరులో అసాధారణ ప్రతిభ కనబరిచిన తమిళనాడు బాలుర బాలికల చెట్లు విజయం సాధించాయి. ఆంధ్ర బాలుర జట్టు, కేరళ బాలికల జట్టు రన్నరప్పుకు సరిపెట్టుకున్నాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎన్ డి ఓ శశిధర్ హాజరై విన్నర్స్ విన్నర్స్ జట్లకు టోపీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు ప్రదీప్, కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి, వీజీ ప్రేమనాథ్ పాల్గొన్నారు.

కడప జిల్లా నాయి బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారుల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శెట్టిపల్లి వెంకటయ్య

కడప అక్టోబర్ 4 కదిలించే వార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారుల సంఘం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శెట్టివల్లి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ, అయోధ్య నగరం నాయి బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారుల రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వాయిద్య వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోసుగుంట్ల ఎలమందరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ యాలూరి శ్రీనివాసులు, కడప (వైఎస్ఆర్) జిల్లా అధ్యక్షుడు ఎగువగడ్డ రంగయ్య, అసోసియేషన్ ప్రెసిడెంట్ గుర్రంపాటి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కోటపాటి రమణ తదితరుల సమక్షంలో శెట్టిపల్లి వెంకటయ్యను కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ, కడప జిల్లా కమిటీ సభ్యులు శెట్టివల్లి వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. వాయిద్య వృత్తి కళాకారుల సంక్షేమం కోసం కృషి చేయాలని, సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

-ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకం: రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి

కడప అక్టోబర్ 4 కదిలించే వార్త



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అప్పస్మా) కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం--2026' ఘనంగా జరిగింది. కార్యక్రమానికి టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, జ్ఞానాన్ని పెంపొందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిరంతరం శ్రమిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం అభినందనీయమన్నారు.అనంతరం వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాంచంద్రారెడ్డి, అప్పస్మా జిల్లా అధ్యక్షుడు బి. గంగయ్య, శివ శంకర్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. షంషుద్దీన్, అప్పస్మ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం

కడప అక్టోబర్ 4 కదిలించే వార్త



సిద్ధవటం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం నగరంలోని కారుణ్య ఓల్డ్ ఏజ్ హోమ్‌లో రెండు వాల్ ఫ్యాన్లను వితరణగా అందజేయడంతో పాటు, వృద్ధులకు అల్పాహారం అందించారు. పూర్వ విద్యార్థులు బాల వెంకటేష్, నరసింహులు ఒక్కొక్క వాల్ ఫ్యాన్‌ను అందజేశారు. ముద్దా తేజస్వి తన మొదటి జీతం అందుకున్న సందర్భంగా వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దయ్య, ప్రసాద్ రెడ్డి, సాయి మహేష్, సుబ్బారెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు ఎర్కొన్నారు.

గంగమ్మ తల్లికి వస్త్రాలు సమర్పించిన మలిరెడ్డి పార్వతి రెడ్డి



కడప, అక్టోబర్ 4: కదిలించే వార్త

కడప నగరం 9వ డివిజన్ శంకరాపురంలోని శ్రీ గంగమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మలిరెడ్డి శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు గంగమ్మ తల్లికి వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి చల్లని దీవెనలు, శుభాశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమిలినేనిని కలసిన విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :



రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..అనంతరం త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా చర్చించారు..

ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలసిన డీఎస్పీ దైవప్రసాద్

కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :





ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని వారి స్వగృహంలో కళ్యాణదుర్గం డీఎస్పీగా నూతనంగా నియమితులైన దైవప్రసాద్ మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగింది.. ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు..

జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలులి





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

విస్తృత తనిఖీలు : అనంతపురం నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీలు, మండల కేంద్రాలు, జాతీయ మరియు రాష్ట్ర రహదారుల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్ల వద్ద పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.

-భద్రతా నిబంధనలు :

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ల డ్రైవర్లు సీటుబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడవడం, మద్యం సేవించి వాహనం నడవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు. ఓవర్‌లోడింగ్ ఉ ప్రయాణికుల ఉల్లంఘనలు : పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోరిక్షాలపై, అలాగే వాణిజ్య సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. మైనర్ల డ్రైవింగ్ : మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలను నివారించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. జరిమానాలు : అతివేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ నిట్టింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి వాహనం, మొదలైన ఉల్లంఘనలపై జరిమానాలు విధించారు

రేపు 05న రేవెన్యు భవన్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-అర్జీలను "meekosam.ap.gov.in" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు

-అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

-జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త,అక్టోబర్,04:





శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది. ఈ నెల 05న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనిశీయిఎ.ఘజూ.స్థశీజ.అఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.

అనంతపురంలో ఘనంగా హెరిటేజ్ వాక్

-చారిత్రక వారసత్వ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం..

-హెరిటేజ్ వాక్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్

-కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు..





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

తరతరాల అనంతపురం యొక్క ఘన చరిత్ర, సంస్కృతి, వారసత్వం మరియు ప్రాచీన కట్టడాల యొక్క పరిరక్షణ మరియు ఘనతను కేవలము నేటి తరం యొక్క పరిరక్షణ బాధ్యత మాత్రమే కాకుండా భావితరాలకు అందించటంలో భాగంగా ఆదివారం హెరిటేజ్ వాక్ కార్యక్రమము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ సూచనలతో జిల్లా పురావస్తుశాఖ ఆధ్వర్యంలో అనంతపురము నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న తొలి ఆసుపత్రిగా పేరుగాంచిన విక్టోరియా మెమోరియల్ హాస్పిటల్ వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ చెన్నకేశవ స్వామి దేవాలయం, విరూపాక్ష స్వామి దేవాలయం, జామియా మసీదు, బసవన్న కట్ట, ఐరన్ బ్రిడ్జ్ మీదుగా ఉత్సాహభరిత కొనసాగింది. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ మన అనంతపురం జిల్లా ఎన్నో ప్రాచీన కట్టడాలకు ప్రసిద్ధి పొందినదని, క్రీస్తు శకం 15వ శతాబ్దం నుండి నేటి వరకు అనేక కట్టడాలు మన అనంతపురం జిల్లాలో ఉన్నాయని తెలియజేశారు. వీటిని పరిరక్షిస్తూనే, ఆ కట్టడాల యొక్క స్ఫూర్తిని మరియు ఘనతను భావితరాల వారికి అందించేందుకు జిల్లా యంత్రాంగము కృషి చేస్తుందని తెలియజేశారు. మన రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా, మన అనంతపురం జిల్లా యొక్క ప్రాచీన కట్టడాలు మరియు వాటి యొక్క ఘనతను ప్రజల్లో తీసుకెళ్లే విధంగా బ్లూ ప్లేక్ అనే కాన్సెప్ట్ ని తయారు చేయించడం జరిగిందని వివరించారు. ప్రతి వారసత్వ కట్టడాన్ని పరిరక్షేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. – ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ హెరిటేజ్ వాక్ కార్యక్రమము ఇకమీదట మన జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, మరియు మన వారసత్వం యొక్క ఘనతను తెలుసుకోవాలని వారి ఇరువురు పిలుపునిచ్చారు. ప్రతి చారిత్రక కట్టడం వద్ద గైడర్ గా కళాశాల విద్యార్థినులు ఆయా కట్టడాల చారిత్రక నేపథ్యం, నిర్మాణ విశిష్టత, ప్రాధాన్యతలను ఎంతో చక్కగా వివరించారు. విద్యార్థినుల వివరణలు పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. హెరిటేజ్ వాక్ ముగింపు కార్యక్రమం ఐరన్ బ్రిడ్జ్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా పలువురు హెరిటేజ్ వాకర్స్ మాట్లాడుతూ, తాము ప్రతిరోజూ ఈ చారిత్రక కట్టడాల మీదుగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, వాటి వెనుక ఉన్న చరిత్ర, ప్రాధాన్యత గురించి ఇంతవరకు పూర్తిగా తెలుసుకోలేకపోయామని తెలిపారు. ఈ హెరిటేజ్ వాక్లో పాల్గొనడం ద్వారా అనంతపురము నగరంలోని చారిత్రక వారసత్వ సంపద గురించి సమగ్రంగా తెలుసుకునే అవకాశం లభించిందని, ఇకపై ఈ కట్టడాల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. – ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనశాలల శాఖ సహాయ సంచాలకులు స్వామి నాయక్, హెరిటేజ్ వాకర్స్, ఆయుష్ మెడికల్ అధికారి లాల్యానాయక్, నగర ప్రముఖులు, స్వచ్ఛంద కార్యకర్తలు, గైడ్స్, పురావస్తు శాఖ, మున్సిపల్ శాఖ మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమం అందాలి

-దానికి పరిటాల కుటుంబం ఎప్పటికీ ముందుంటుంది

-పల్లె పండుగ 3.0కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-రూ.1.30కోట్లతో రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే సునీత

-హార్టికల్చర్ హబ్ ద్వారా అన్ని ప్రాంతాలకు మేలు జరుగుతుందన్న సునీత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :





రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని.. ఆ తర్వాత అభివృద్ధి, సంక్షేమం పార్టీలకతీతంగా అందాలన్నదే మా ఉద్దేశ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమం ఘనంగా జరిగింది. ముత్తవకుంట్ల గ్రామం నుండి బోయవాండ్ల కొట్టాల వరకు రూ.1.30 కోట్ల వి.బి.జి.రామ్.జి నిధులతో నిర్మించనున్న 2 కిలోమీటర్ల బి.టి, సి.సి.రోడ్డు పనులకు ఆమె భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రోడ్డు మంజూరు చేసినందుకు బోయవాండ్ల కొట్టాల గ్రామస్తులు ఎమ్మెల్యే సునీతను ఘనంగా సన్మానించారు. పంచాయతీలో వీధిలైట్లు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన కోసం రూ.6 లక్షల సిఎస్ఆర్ నిధులను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బోయవాండ్ల కొట్టాల రైతులకు 80 శాతం సబ్సిడీతో ఉలువలను పంపిణీ చేశారు. బోయవాండ్ల కొట్టాల గ్రామంలో కొత్త వాటర్ ప్లాంట్ నిర్మించాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పనులను పూర్తి చేయాలని మరియు మరికొన్ని చోట్ల సిసి రోడ్లు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరగా.. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పల్లె పండుగ 1, 2 విడతల్లో భాగంగా ముత్తవకుంట్ల, తల్లిమడుగుల గ్రామాల్లో సిసి రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు మరియు విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణాలను ఇప్పటికే పూర్తి స్థాయిలో నిర్మించామని తెలిపారు. పల్లె పండుగ 3.0 ద్వారా అనేక రోడ్లు, గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటి ముందు రోడ్డు, ప్రతి పల్లెలో డ్రైనేజీ నిర్మించడమే కాకుండా, రైతుల సంక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన హార్టికల్చర్ హబ్ ద్వారా పంటల ఎగుమతులకు వీలుగా రోడ్లు, డ్యామ్‌ల నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో చేపడుతారన్నారు. కూటమి ప్రభుత్వం త్వరలో అందించబోయే పింఛన్లను ఎలాంటి రాజకీయాలు చూడకుండా అర్హులైన వారందరికీ అందజేస్తామని చెప్పారు. మనం వేసిన రోడ్లకు ఉండే శిలాఫలకాలను ధ్వంసం చేసే రాజకీయ సంస్కృతిని వీడాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు. అభివృద్ధికి ఎప్పుడూ పరిటాల కుటుంబం ముందే ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ఆ తర్వాత అందరం కలిసికట్టుగా అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనుల కోసం ఏ పార్టీ వారైనా సరే తమ ఇంటికి వస్తే తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :





జిల్లాలోని రౌడీషీటర్లు పాత నేర పంథాను పూర్తిగా వీడి సత్ప్రవర్తనతో జీవించాలని జిల్లా పోలీసు శాఖ స్పష్టం చేసింది. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు...జిల్లావ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ చేపట్టి, వారు సన్మార్గన నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... రౌడీషీటర్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాత నేరాలను పునరావృతం చేసినా, అల్లర్లు లేదా అలజడులు సృష్టించినా, చెడు నడతతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా ఉపేక్షించబోమని తేల్చిచెప్పారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టం గట్టిగా వనిచేస్తుందని, అలాంటి వారిపై అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

యువ క్రికెటర్లు వచ్చిన అవకాశాలను ఉపయోగించుకోవాలి

-అనంతలో ముగిసిన ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమం

-జిల్లా వ్యాప్తంగా 2000 మందికి పైగా హాజరు క్రికెట్ చరిత్రలో రికార్డు

-మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్ టి టి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :





అనంతపురం జిల్లాలోని 14 కేంద్రాలలో ఆర్డిటి నిర్వహించిన రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ లో రెండు వేల మంది పైగా యువ క్రికెటర్లు పాల్గొనడం జిల్లా క్రికెట్ చరిత్రలో ఇది ఒక రికార్డ్ అని భవిష్యత్తులో జిల్లాలో యువ క్రికెటర్లకు కొరత లేదని ఈ కార్యక్రమం నిరూపించిందని రాబోవు రోజుల్లో క్రికెట్లో రాణించి జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి రంజీ క్రీడాకారులు కావాలన్నదే ఆర్డిటి లక్ష్యం అని అందుకోసం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమాన్ని మంచు ఫెరర్ గారు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జిల్లాలోని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకున్నారని ఇది ఒక మంచి శుభ పరిణామం అని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా గ్రామంలోని క్రీడా మైదానం నందుఆర్డిటి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయంప్రతిభాన్వేషణ ఎంపికలను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, ఆర్డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి, సెలెక్టర్లు సాయి కార్తీక్ రావు, విజయ్ రాజు, ప్రశాంత్ రెడ్డి హరినాథ్ రెడ్డి, ఆర్డిటి గ్రౌన్‌రూట్స్ కోఆర్డినేటర్ కె. ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి యువ క్రికెటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆర్డిటి ఈ నూతన చొరవ తీసుకుందని, ప్రతిభాన్వేషణ కోసం అనంతపురం నగరంలోని చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్నటువంటి యువ క్రీడాకారులు సమావేశమవడం ఆనందంగా ఉందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి కోచింగ్ శిబిరాలకు పంపుతున్నామని తెలిపారు. అనంతపురం నుంచి ప్రతిభ ఉన్న ఎందరో క్రికెటర్లు ఆర్డిటి స్టేడియం ను ఉపయోగించుకొని రంజీ ట్రోఫీ ఆటగాళ్లు కాగలిగారని, టాలెంట్ హంట్ ఎంపికల ద్వారా ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తిస్తున్నామని, గ్రామీణ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు సరైన క్రికెట్ సౌకర్యాలను వినియోగించుకునేలా చూడటానికి మాజీ భారత, ఆంధ్ర ఆటగాళ్లతో కలిసి చీజూ, రాష్ట్ర జట్ల శిబిరాల వంటి శిబిరాలను నిర్వహించాలనుకుంటున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించి, వారికి మరింత శిక్షణ ఇవ్వడమే మోంచో ఫెరర్ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి క్రికెట్ కోచ్లు అనంతపురం ఆర్ డి టి కోచ్ ఇనైతుల్లా రఫీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 90 మంది ఆటగాళ్లు పాల్గొన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఎTRSS 100 సంవత్సరాల శత జంతిక ఉత్సవాలు

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల శత జంతిక ఉత్సవాలలో భాగంగా అరవింద్ ఉపనగరం ఉన్నటువంటి అరవింద్ నగర్ వన్ అరవింద్ నగర్ టు ఆ ఓబుల్ దేవ్ నగర్ అశోక్ నగర్ ఘనంగా ఉత్సవ ముగింపు సభను అరవింద్ నగర్ జింపార్క్ నందు జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి శంకర్ గారు విభాగ ప్రముఖ రాజగోపాల్ జి నగర వ్యవస్థా ప్రముఖ నాగేంద్ర యాదవ్ అరవింద్ నగర్ విభాకర్ విచ్చేసి ప్రసంగించారు శంకరఆనంద గారు మాట్లాడుతూ దేశంలో నేటి యువతను ఒక తాటిపై తెచ్చినందుకుగాను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వాటి అనుబంధ సంఘాలన్నీ కూడా నిరంతరం జాతీయ ఐక్యతను జాతీయవాదాన్ని పెంపొందించడానికి పనిచేస్తున్నారని స్వయంసేవక పనిచేయడం ఒక కిష్టాకరమైనటువంటి మార్గమని వాటిని ఎంచుకొని కొంతమంది స్వయంసే ఒక జీవితాల జాతి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని నేటి యువత మంచి భవిష్యత్తు కోసం దేహదారిజను పెంచుకొని ఆరోగ్యకరమైనటువంటి వాతావరణంలో ఆలోచనలు నడువుతూ విద్యార్థి దశ నుండి జీవితంలో అంతిమత చివరకు కూడా తాను తన జీవితము తన కుటుంబము తన చుట్టుపక్కల ఉన్న వారి కోసము రాష్ట్ర ఉద్దేశం కోసం వనిచేసే విధంగా తయారు కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా రాజగోపాల్ జి మాట్లాడుతూ నేటి యువతరం అన్ని రంగాలలో చురుకైన ప్రావీణ్యతను సాటుకుంటున్నారని జాతీయవాదాన్ని ప్రతి ఒక్కరు కూడా పెంచుకోవాలని తెలియజేశారు నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు భారతదేశాన్ని ప్రత్యర్థి దేశాలు ఇరుకును పెట్టాలని దేశ యువతను వక్కదోవ పట్టించే విధంగా సోషల్ మీడియాలో విష ప్రచారం చెందుతూ కల్పిత ప్రచారాలు చేస్తూ వాస్తవాన్ని కనుమరుగు చేస్తూ కలర్ ప్రపంచంలో మోసం చేస్తున్నారని. విద్యార్థి దశ అనగా కళాశాల నుండి విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు అందరూ కూడా నేడు భారతదేశంలో సోషల్ మీడియా జరుగుతున్నటువంటి వాస్తవాలను తెలుసుకొని దేశ భవిష్యత్తు కోసం నడుం బిగించాలని ముఖ్యంగా రాజకీయ నాయకులను వలలు పడకుండా దేశ అభివృద్ధి కోసం పనిచేసేటువంటి నాయకత్వంలో నడిచి దేశ భవిష్యత్తును వారి జీవితాలను కూడా సుగమం చేసుకోవాలని పిలుపునిచ్చారు విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి రాష్ట్రీయ స్వయంసేవక సంఘంలో పాల్గొంటూ విశ్వ హిందూ చైతన్య వేదికలో జిల్లా అధ్యక్షులుగా కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నానని భవిష్యత్తులో మరింత కార్యదీక్షతో ప్రజలన సరైన మార్గంలో తీసుకుపోవటకు కృషి చేస్తానని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు ముగియడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయస్ఫుండ్స్ యొక్క సంఘ ముఖ్య నాయకులు బాబయ్య ఆర్ వి ప్రసాద్ చక్రధర్ యాదవ్ కోనయ్య తదితరులపాటు వందల మంది విద్యార్థులు ప్రజలు పాల్గొని ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

-అన్న ఎన్టీఆర్ విధానాన్ని కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

-జీసీ రిజర్వేషన్లపై జగన్ తన వైఖరిని మార్చుకోవాలి..అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :



బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించేందుకు చేపట్టిన విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. నేడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం జీవో నెం.105, జీవో నెం.1065 జారీ చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గాయని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. దీనివల్ల బీసీలకు లభించాల్సిన రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా ఎన్నికల ప్రక్రియకు, బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలన్న అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా సామాజిక న్యాయం కోణంలో చూడాల్సిన అవసరం ఉందన్నారు. హైకోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు ముందుకు సాగుతోందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తుందని, బీసీల హక్కులను కాపాడేందుకు అందుబాటులో ఉన్న అన్ని న్యాయపరమైన అవకాశాలను వినియోగిస్తుందని స్పష్టం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేశారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడకుండా వారికి స్థానిక సంస్థల నుంచి అన్ని స్థాయిల్లోనూ రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బీసీల సామాజిక, రాజకీయ సాధికారతకు టీడీపీ కట్టుబడి ఉందన్నారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంలో వైఎస్ జగన్ తన వైఖరిని మార్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బీసీలకు దక్కాల్సిన అవకాశాలను అడ్డుకునే విధానాలకు దూరంగా ఉండాలని కోరారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం.. సామాజిక న్యాయం.. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. బీసీలకు దక్కాల్సిన హక్కులు, రాజకీయ అవకాశాల కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

ఘనంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాలయ ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమం













అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా ఆనవాయితీగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ జరగని విధంగా మూడవసారి నిర్వహిస్తున్న మహాలయ ముక్తి హోమం ముక్తి దీపం ఈరోజు అక్టోబర్ 4వ తేదీ ఆదివారం నవమి తదువరి దశమి తిధి నందు ఘనంగా జరిగినది ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నుంచి విచ్చేసిన మీనాక్షి మాతాజీ గారు గరుడ పురాణం పితృదేవతలు పితృ కార్యక్రమాలు ముక్తి హోమం యొక్క ఆవశ్యకత మీద ప్రవచనం చేశారు. అనంతరం గోపూజ, శివునికి రుద్రాభిషేకం ,రుద్ర హోమం, గణపతి హోమం ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగునది ఈ కార్యక్రమంలో బెంగళూరు నుంచి వచ్చిన అరుణ్ , రాజేష్ భరద్వాజ్ స్వామీజీ మోక్ష నారాయణుడు ముక్తీశ్వరుని ప్రత్యేక అలంకారం చేసేనారు దేవరకొండ బాలాజీ శర్మ నేతృత్వంలో 6 మంది పురోహితులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముక్తి హోమం ముక్తిదీవ కార్యక్రమాన్ని గతించిన పెద్దలకు తర్పణాలు తదితర కార్యక్రమాలు జరిగాయి నంతరం నారాయణ సేవ కుళ్లాయప్పజేఎన్టీయూ మాజీ సబ్ రిజిస్టర్ ఆర్థిక సాయంతో జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీమతి రుక్మిణి డాక్టర్ వై విజయ సాయికుమార్ మాతృమూర్తి 25 వేల రూపాయలు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి శ్రీ డి రామ్మూర్తి 10వేలు, పంచాయతీరాజ్ విశ్రాంతి డి ఈ సురేష్ వారి కుమారుని కీర్తిశేషులు మహేష్ జ్ఞాపకార్థం పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు డిఆర్ నాయుడు , చంద్రశేఖర్ రెడ్డి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ రాఘవేంద్ర విజయ్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

-ఈనెల 05వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

-సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

- రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

-జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనశీయిఎ.ఖజూ.స్రశేజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

-ఈనెల 05వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

– ఈనెల 05వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 10:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 10:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 10:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది





జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులు, ముఖ్య కూడళ్లలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు

మదనపల్లె క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు డ్రైవర్లు సీటుబెల్ట్ విధిగా ధరించాలి. మద్యం సేవించి లేదా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరిక. పిల్లల చేతికి వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయొద్దని తల్లిదండ్రులకు సూచన. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, ఆటోల్లో సైడ్ సిట్టింగ్, ఓవర్ లోడింగ్, నరుకు రవాణా వాహనాల్లో ప్రయాణికులను తరలించడం వంటి చర్యలకు పాల్పడిన వారికి జరిమానాలు విధించారు. ప్రాణనష్టాన్ని నివారించి, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడానికే నిరంతరంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసు శాఖ వెల్లడించింది.





రాత్రివేళల్లో పోలీసులు ప్రత్యేక నిఘా, గస్తీని ముమ్మరం చేశారు.

మదనపల్లె, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

ఏటీఎంలు, దేవాలయాలు, బస్టాండ్లు, నివాస ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటుగా, రాత్రి విధులు నిర్వహించే సిబ్బందిని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. రాత్రి పూట సంచరించే అనుమానితుల వేలిముద్రలు సేకరిస్తున్నామని, భద్రతా చర్యలకు ప్రజలందరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. మీ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే 100 లేదా 112కు కాల్ చేసి సమాచారం అందించాలని పోలీసు అధికారులు ప్రజలకు సూచించారు.





రూ.10వేలు కడితే రూ.లక్ష రుణం

-లోన్లు ఇప్పిస్తామంటూ సూర్యశక్తి మహిళా సంఘం పేరిట ముద్రించిన కరపత్రాలు

-పుంగనూరులో మహిళల నుంచి డబ్బు వసూలు

కదిలించే వార్త, అక్టోబర్ 04 :

పదిమంది మహిళలు సంఘంగా ఏర్పడి ఒక్కొక్కరు రూ.వెయ్యి చొప్పున రూ.10 వేలు చెల్లిస్తే రూ.లక్ష రుణమిస్తామని పుంగనూరు ప్రాంతంలో కొందరు ఏజెంట్లు డబ్బు వసూలు చేసి, మోసం చేశారంటూ బాధితులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం నుంచి పుంగనూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొందరు ఏజెంట్లు పర్యటించి మైక్రో ఫైనాన్స్ ద్వారా రూ.లక్ష రుణం ఇస్తామని, ఇందులో వితంతువులు ఉంటే రుణంలో 25శాతం సబ్సిడీ ఉంటుందని విస్తృత ప్రచారం చేశారు. సూర్యశక్తి మహిళా సంఘం లోన్స్ పేరిట కరపత్రాలు పంపిణీ చేసి తమ బ్రాంచ్‌లు విజయవాడ, తిరువతి, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, పలమనేరులో ఉన్నాయని నమ్మించారు. మైక్రోఫైనాన్స్ ద్వారా రూ.1.80లక్షలు, రూ.లక్ష, రూ.80 వేలు సులభంగా పొందవచ్చునని, తీసుకున్న రుణాన్ని బట్టి కంతులు చెల్లించాలని ఏజెంట్లు సూచించారు. పూచీకత్తు లేకుండా రూ.లక్ష రుణం వస్తుందని ఆశపడిన మహిళలు గ్రూపులుగా ఏర్పడి రూ.10వేలు చొప్పున చెల్లించి నెలరోజులైనా రుణం ఇవ్వకుండా వాయిదాలు వస్తూ కాలం గడుపుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారని వాపోతున్నారు.

-గతంలో రూ.7కోట్లకు బోర్డు తిప్పేసిన లిల్లీ ఇనట?స్టమెంట్

2023 ఆగస్టులో పుంగనూరు కొత్తఇండ్లులో లిల్లీ లోన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌కు సంబంధించి కార్యాలయాన్ని హంగులతో ఏజెంట్ నౌహిరా ప్రారంభించి ఒక వ్యక్తి రోజుకు రూ.543 చెల్లిస్తే డబ్బు రెట్టింపవుతుందని ప్రచారం చేశారు. ప్రతి ఏజెంటు 20 మంది సభ్యులను చేర్పించి డబ్బులు డిపాజిట్ చేయిస్తే వారికి కమీషన్‌తో పాటు ప్రతినెలా రూ.వెయ్యి వేతనం ఉంటుందని పేర్కొన్నారు. పుంగనూరు, మదనపల్లె, సోమల, చౌడేపల్లె, వలమనేరు, చిత్తూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు చెందిన వారి నుంచి రూ.7 కోట్లు కట్టించారు. పుంగనూరులోనే మూడువేల మందికి పైగా సభ్యులు డబ్బులు కట్టారు. 2024 జనవరిలో లిల్లీ ఇనట?స్టమెంట్ కంపెనీ నుంచి డబ్బులు రాకపోవడం, కట్టిన వారి నుంచి ఒత్తిడి పెరగడంతో చివరకు బోర్డు తిప్పేశారు.

-మేము ఎవరి వద్దా డబ్బు వసూలు చేయలేదు

పీలేరులో ఉన్న సూర్యశక్తి మహిళా సంఘం లోన్స్ కంపెనీ పుంగనూరు ప్రాంతంలో ఏ మహిళా సంఘం వద్ద డబ్బు వసూలు చేయలేదని సంస్థ ప్రతినిధి భాస్కర్ తెలిపారు. తాము కన్సెల్టెన్సీగా అవసరమైన వారికి మా కార్యాలయానికి పిలిపించి ఇన్సూరెన్స్ చేయించి తర్వాత బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. తాము డబ్బు తీసుకుని ఉంటే రసీదులు ఇస్తామన్నారు. పీలేరు, సోమల, కలికిరి, వాల్మీకిపురం మండలాల్లో తమ కార్యకలాపాలు జరుగుతు న్నాయని చెప్పారు.



శింగనమల నియోజకవర్గంలో అభివృద్ధి

కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 04 :

లిరేపు అనగా (సోమవారం 05.10.2026) ఉదయం 10.00 గంటలకు శింగనమల నియోజ కవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణా ళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

దోపిడీ కేసులో ముగ్గురి అరెస్టు దోపిడీకి గురైన కారు

-మరో ఐదుగురి కోసం గాలింపు



కదిలించే వార్త, అక్టోబర్ 04 :

డబ్బును డాలర్లలో మారుస్తానని నమ్మించి పథకం ప్రకారం కారు అద్దాలు పగలగొట్టి రూ.71 లక్షలు దోపిడీకి పాల్పడిన కేసులో ముగ్గురు నిందితులను ద్వారకా పోలీసులు అరెస్టు చేసి, వారి నుంచి రూ.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎన్ఏడీ బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన కొణతాల రమేష్ ట్రేడింగ్, మార్కెటింగ్ వ్యాపారం చేస్తూంటారు. ఈ క్రమంలో రాజు అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో పరిచయమై డబ్బును డాలర్ల రూపంలో మార్చవచ్చని చెప్పాడు. దీంతో రమేష్, భార్య, కుటుంబ సభ్యులు, స్నేహితుడు డి.రమేష్‌తో కలిసి అక్టోబరు 25న రాత్రి నగరానికి వచ్చాడు. రాజు పథకం ప్రకారం ద్వారకానగర్ డైమాండ్ పార్కు వద్ద బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద ఉన్న రమేష్ కారు అద్దాలను పగలగొట్టిన రాజు అనుచరులు కొణతాల రమేష్, స్నేహితుడు డి.రమేష్ వద్ద బ్యాగులో ఉన్న రూ.71.20 లక్షలు, సుమారు 10 తులాల బంగారు అభరణాలను దోచుకుని పారిపోయారు. బాధితులు ద్వారకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్రైమ్ ఏసీపీ వెంకటరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేశారు. దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. ఈ మేరకు ముగ్గురిని శనివారం ఆరిలోవ, ఆనందపురం, విజయనగరం జిల్లా డెంకాడ ప్రాంతాల్లో అదుపులో తీసుకున్నారు. వారి నుంచి సుమారు రూ.20 లక్షలు స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో ఎనిమిది మంది పాల్గొన్నట్లు వివరించారు. ఇందులో విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన కాళా రమణ (35), ఆనందరపురం వేమగొట్టిపాలేనికి చెందిన కోరాడ అప్పల రమణ, అలియాస్ రాజుగారు (25), రేసపువానిపాలేనికి చెందిన బొబ్బిలి పవన్‌కుమార్ (23)లను అరెస్టు చేశామని, మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు.

ఏయూలో సిటీ సెంట్రల్ లైబ్రరీ

-రూ.50 కోట్లతో నిర్మించేందుకు ప్రణాళికలు



కదిలించే వార్త, అక్టోబర్ 04 :

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో సిటీ సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు సమాచారం. ఇప్పటి కే వివిధ దశల్లో అధికారులు నిర్వహించిన సమావేశాల్లో లైబ్రరీ నిర్మాణంపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. రూ.50 కోట్ల వ్యయంతో సుమారు 80 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐకానిక్ భవనాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొం దించారని తెలిసింది. లైబ్రరీ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం కేటాయించ నుంది. ఇప్పటికే రెండు, మూడు చోట్ల స్థలాన్ని గ్రంథాలయ సంస్థ అధికారులు పరిశీలించారు. సుమారు రెండు ఎకరాల స్థలంలో ఐకానిక్ భవనాన్ని నిర్మించి, రాష్ట్రానికి గర్వంగా నిలిచేలా లైబ్రరీని తీర్చిదిద్దాలని మంత్రి లోకేశ్ సూచించడంతో చెన్నైతో పాటు వివిధ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను పరిశీలించి డిజైన్‌ను ఆమోదించినట్లు చెబుతున్నారు. ఐకానిక్ బిల్డింగ్‌లో ఒకేఎంట్రీలో రెండువైపులా లైబ్రరీలుంటాయి. ఇందులో ఒకటి ఏయూకు, మరొకటి జిల్లా గ్రంథాలయ సంస్థకు కేటాయిస్తారు. ఏయూకు కేటాయించే లైబ్రరీలో వర్సిటీలో నిర్వహించే కోర్సులు, ఇతర పరీక్షలకు సంబంధించిన పుస్తకాలుంటాయి.విద్యార్థులు ప్రత్యేకపాస్ తీసుకుని గ్రంథాలయంలో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు కేటాయించే లైబ్రరీలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులంతా చదువుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఇందులో సుమారు నాలుగు లక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతారని చెబుతున్నారు.

-ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో..

వర్సిటీలోని నార్త్ క్యాంపస్, బీచ్ రోడ్డులోని ఏయూ స్థలంతోపాటు ప్రధాన క్యాంపస్‌లో పలు చోట్ల స్థలాలను అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు అందుబాటులో ఉండేలా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో లైబ్రరీ నిర్మించాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అధునాత హంగులతో ప్రత్యేక మోడల్‌గా నిలిచేలా భవన నిర్మాణాన్ని చేపట్టాల ని మంత్రి లోకేశ్ సూచించడంతో అధికారులు డిజైన్లపై ఫోకస్ చేశారు. ఇందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ, రాష్ట్రప్రభుత్వం, సీఎస్ఆర్ నిధులు వినియోగించను న్నట్లు తెలిసింది. ప్రస్తుతానికి రూ.50 కోట్ల వ్యయంతో అంచనాలు సిద్ధం చేశారు. ఇది మరింత పెరిగి సుమారు రూ.75 కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉందని సమాచారం.

-వర్సిటీ వర్గాల అభ్యంతరం

ఏయూకు చెందిన అత్యంత విలువైన సుమారు రెండు ఎకరాల భూమిని సిటీ సెంట్రల్ లైబ్రరీకి కేటాయిస్తుండడంపై వర్సిటీవర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుమారు రూ.200 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టడంపై విద్యావేత్తలు, పూర్వ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిని ఇతర అవసరాలకు వినియోగిస్తే భవిష్యత్తులో వర్సిటీ అవసరాలకు లేకుండా పోతుందని, గతంలో కేటాయించిన భూములతో వర్సిటీకి కలిగిన లబ్ధి, రావాల్సిన పరిహారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలంటున్నారు. దీనిపై జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం గొప్ప ఉద్దేశంతో లైబరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, వర్సిటీ విద్యార్థులకు ఉపయోగపడేలా నిర్మిస్తామని తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710